జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | ఆదివారం 21 జూన్ 2026 | సంపుటి : 01 | సంచిక :157 | పేజీలు : 12 | వెల : 3/-

PRGI No. APTEL/26/A0119,

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989894528

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, ప్రత్యేక దినాలు : పితృ దినోత్సవం, ప్రపంచ సంగీత దినోత్సవం, ప్రపంచ హైడ్రోగ్రఫీ దినోత్సవం, అంతర్జాతీయ యోగా దినోత్సవం, సూర్యోదయం : 5:27 సూర్యాస్తమయం : 6:31 , చంద్రోదయం : 11:26 । చంద్రాస్తమయం : 11:54 పంచాంగం : తిథి : శుద్ధ సప్తమి రా. 7:59 వరకు, తర్వాత అష్టమి, నక్షత్రంలి: పుబ్బ మ. 2:34 వరకు, తర్వాత ఉత్తర, యోగం : సిద్ధి సా. 4:35 వరకు, తర్వాత వ్యతీపాత, కరణం : గరజ ఉ. 8:28 వరకు, తర్వాత వణిజ రా. 7:59 వరకు, తర్వాత భద్ర

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

### పాస్‌పోర్ట్ పోలీస్ వెరిఫికేషన్ సేవల్లో

# రెండో సారి దక్కిన పురస్కారం

వరుసగా రెండో ఏడాది ఉత్తమ ప్రతిభా పురస్కారం అందుకున్న ఏపీ పోలీస్ శాఖ




**అమరావతి**

పాస్‌పోర్ట్ పోలీస్ వెరిఫికేషన్ సేవల అందించడంలో అత్యుత్తమ పనితీరును కనబరిచినందుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్‌కు మరోసారి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఏపీ పాస్‌పోర్ట్ సేవా దివస్--2026 సందర్భంగా, 2026 జూన్ 19న న్యూఢిల్లీ లోని సుష్మా స్వరాజ్ భవన్‌లో నిర్వహించిన ప్రాంతీయ - మిగతా3లో



# పీఎం కిసాన్ నిధులు విడుదల

- 23వ విడతలో ఒక్కో రైతు ఖాతాలో రూ.2 వేలు చొప్పున జమ
- దేశవ్యాప్తంగా 9.44 కోట్ల మంది రైతులకు లబ్ధి
- గత ప్రభుత్వం భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు ప్రక్రియను అడ్డుకుందన్న మోదీ
- ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డ ప్రధాని

# విధ్వంసం నుంచి వికాసంవైపు




- రైతులకు అండగా ఉన్నాం
- వారిని కాపాడేందుకు ఎంత ఖర్చైనా వెనుకాడబోం: చంద్రబాబు
- రైతులకు లాభసాటిగా ఉండాలని పామాయిల్ పంటను ప్రోత్సహిస్తున్నాం.. మనం ప్రకృతిసేద్యం వైపు మారాలి
- సంజీవని ప్రాజెక్టు ద్వారా అందరి ఆరోగ్యాన్ని కాపాడుతాం
- 'స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

**అమరావతి**

రైతులకు ప్రతి విషయంలో అండగా ఉన్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. గతంలో ధాన్యం కొని ఆరు నెలలైనా డబ్బులు వచ్చేవి కావన్నారు. కానీ కూటమి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో డబ్బులు ఇస్తోందన్నారు. రైతు బాగుంటే గ్రామీణ ఆర్థికవ్యవస్థ బాగుంటుందన్నారు. - మిగతా3లో



## పిల్లల భవిష్యత్తుతో జూదం ఆడొద్దు

- నీట్ పరీక్ష కేంద్రం వివాదంపై రాహుల్ ఫైర్
- నాగ్‌పూర్ విద్యార్థికి అబుదాబి పరీక్ష కేంద్రం కేటాయింపుపై కేంద్రంపై రాహుల్ విమర్శలు
- విద్యార్థులు, తల్లిదండ్రుల సహనాన్ని ఎన్‌టీఏ పరీక్షిస్తోందంటూ వ్యాఖ్యలు

## 8వ పే కమిషన్ కీలక దశ పూర్తి



- ఉద్యోగుల డిమాండ్ల పరిశీలన షురూ
- వినతుల స్వీకరణ పూర్తి చేసిన 8వ వేతన సంఘం
- అధిక ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్, పాత పెన్షన్ పునరుద్ధరణపై ఉద్యోగ సంఘాల డిమాండ్
- 55 లక్షల ఉద్యోగులు, 69 లక్షల పెన్షనర్లకు లబ్ధి చేకూరే అవకాశం
- దేశవ్యాప్తంగా ఉద్యోగ సంఘాలతో కమిషన్ సంప్రదింపులు



## ఎల్‌పీజీ కోసం భారత్ కొత్త దారులు

- భారీ నష్టాల్లో చమురు సంస్థలు
- పశ్చిమాసియా సంక్షోభం కారణంగా అమెరికా నుంచి భారీగా ఎల్‌పీజీ దిగుమతులు
- అధిక ధరలతో దేశీయంగా భారీగా తగ్గిన ఎల్‌పీజీ వాడకం

### ఏపీలో యోగాంధ్ర కార్యక్రమానికి

# సర్వం సిద్ధం




- నేడు 1.07 కోట్ల మందితో యోగాసనాలు
- నేడు ఉదయం 5 గంటల నుంచే యోగా కార్యక్రమాలు ప్రారంభం
- కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం చంద్రబాబు, యోగా గురువు బాబా రాందేవ్
- యోగాసన కార్యక్రమాలకు చిరునామాగా మారిన ఏపీ

**అమరావతి**

రాష్ట్రంలో యోగాంధ్ర కార్యక్రమానికి సర్వం సిద్ధమైంది. యోగాంధ్రతో ఆరోగ్య విప్లవానికి ఆంధ్రప్రదేశ్ చిరునామాగా మారింది. పట్టణాలు, నగరాల నుంచి పల్లెల వరకు యోగాతో శ్వాసించనున్నారు. రేపు(ఆదివారం) రాష్ట్రంలో ఏకంగా 1.07 కోట్ల మందితో ఏకకాలంలో యోగాసన కార్యక్రమాలు జరగనున్నాయి. రేపు ఉదయం 5 గంటల నుంచే యోగా కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, యోగా గురువు - మిగతా3లో

## కాంగ్రెస్ పాలనలో వెనుకబడ్డ తూర్పు భారత్



- ఇప్పుడు అభివృద్ధికి ద్వారంగా మారింది: మోదీ
- ఒడిశాలో రూ.47,600 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు ప్రారంభం
- కాంగ్రెస్ పాలనలో తూర్పు భారత్ నిర్లక్ష్యానికి గురైందని ప్రధాని విమర్శ



## భారత్ ధర్మసత్రం కాదు

- అమిత్ షా వ్యాఖ్యలు
- చొరబాటుదారులను ఓటు బ్యాంకుగా మార్చుకుంటున్నారని విమర్శలు
- ప్రతి చొరబాటుదారుడినీ గుర్తించి దేశం నుంచి పంపిస్తామని స్పష్టీకరణ
- ఈ దేశానికి చెందిన వారు మాత్రమే ఇక్కడుంటారని ఉద్ఘాటన

### విదేశాల్లోనూ

# 'లేపాక్షి' ఏర్పాటు




- టీడీపీ పాలనలోనే చేనేతలకు స్వర్ణయుగం
- చేనేత --జౌళి శాఖ -- 2 ఏళ్లలో ఎంతో ప్రగతి
- మీడియాకు వివరాలు వెల్లడించిన మంత్రి ఎస్.సవిత

**అమరావతి**

టీడీపీ పాలనలో చేనేతలకు స్వర్ణయుగం అని చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. రెండేళ్ల పాలనలో సాధించిన ప్రగతి వివరాలను శనివారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవిత మీడియాకు వివరించారు. ఆ వివరాలిలా ఉన్నాయి.. ఆనాడు అన్న ఎన్టీఆర్ కూడు, గూడు, గుడ్డ నినాదంతో, చేనేత వస్త్రాలకు ప్రాచుర్యం కల్పించారు - మిగతా3లో

# మున్సిపల్ కార్మికుల కన్నీటి ధారను ఆపాలి

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వఱ్రిసురేష్ కుమార్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయలేని ప్రభుత్వానికి విజయోత్సవాలు చేసే నైతిక హక్కు లేదు.

38 వేల మంది మున్సిపల్ కార్మికుల కన్నీటి ధారను ఆపడానికి చర్యలు చేపట్టాలని రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న దశలవారీ ఆందోళన కార్యక్రమంలో

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వఱ్రి సురేష్ కుమార్ డిమాండ్ చేశారు.శనివారం రాయచోటి మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం ఆయన మాట్లాడారు.

"ముందు కార్మికులకు న్యాయం చేయండి" తర్వాత విజయోత్సవాలు చేసుకోండి. కార్మికుల కన్నీళ్లపై విజయోత్సవాలు అంగీకరించం."

రెండేళ్ల పాలనలో కార్మికులకు చేసింది ఏమిటి? ఇదే మా ప్రశ్న.రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న దసలవారీ ఆందోళన కార్యక్రమంలో



**రాయచోటి జూన్ 20 ప్రజా జ్యోతి** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నా, ఏ ఒక్క మున్సిపల్ కార్మికుడి సమస్యను కూడా పరిష్కరించలేదని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా వఱ్రి సురేష్ కుమార్ మాట్లాడుతూ"గత రెండేళ్ల కాలంలో మరణించిన లేదా రిటైర్ అయిన మున్సిపల్ కార్మికుల స్థానంలో, వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల కింద తిరిగి పనులు కల్పించకుండా ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోంది. మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా అప్కాస్ వ్యవస్థను రద్దు చేసి, పారిశుధ్య పనుల పర్యవేక్షణ, నిర్వహణను పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం పేరుతో ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పగించాలని ప్రభుత్వం చూస్తోంది. స్థానిక సంస్థలను బలోపేతం చేయాల్సింది పోయి కాంట్రాక్టర్ల జేబులు నింపేందుకు కార్మికులను బానిసలుగా మారుస్తున్నారు. డైలీ వేజ్ కార్మికులకు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం రోజుకు రూ. 585 వేతనం అమలు చేయడం లేదు. స్కూల్ స్వీపర్లు, పార్క్ కూలీలు, డైలీ వేజ్ కార్మికులందరినీ తక్షణమే అప్కాస్లోకి చేర్చాలి. రెగ్యులర్ కార్మికులకు రావాల్సిన డీఏలు, సరెండర్ లీవుల ఎన్క్యాష్మెంట్, గ్రాట్యుటీ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోంది. ఈ సమస్యలను గాలికొదిలేసి 'సుపరిపాలన వారోత్సవాలు' జరపడం విడ్డూరంగా ఉంది. మున్సిపల్ కార్మికులపై సాగుతున్న రాజకీయ పెత్తనాన్ని తక్షణమే ఆపాలని, 1952 నుంచి 2008 వరకు అమలైన మున్సిపల్ కాలనీల విధానాన్ని తిరిగి పునరుద్ధరించాలి" అని డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లపై ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని వఱ్రి సురేష్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్ధిగల శ్రీనివాసులు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నేలపాటి శ్రీనివాస్, కేశవరావు,రవి, బాలాజి, విష్ణువర్ధన్, రాచారాయుడు , వినయ్ పాల్గొన్నారు.

# ఏపీలో యోగాంధ్ర కార్యక్రమానికి సర్వం సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

బాబా రాందేవ్ పాల్గొంటున్నారు. ఒకప్పుడు నగరాలు, పట్టణాల్లో ఆరోగ్యాభిలాషులకు మాత్రమే పరిమితమైన యోగా, కూటమి ప్రభుత్వం చొరవతో ఇప్పుడు పల్లెల వరకు చేరింది. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగాంధ్ర-2026 పేరుతో దేశంలోనే ఆంధ్రప్రదేశ్?లో మాత్రమే రెండు వారాలపాటు యోగాసన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు. గ్రామ, వార్డు సచివాలయాలు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలు, పార్కులు, సముద్రతీరాలు, ఇలా ప్రజలు చేరే ప్రతి ప్రదేశం యోగాసనాలకు వేదికగా మారాయి. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు అనుసరించి ఈ నెల 7 నుంచి రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర- 2026 ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు.




**కోటి దాటిన రిజిస్ట్రేషన్లు**

అమరావతిలో రాష్ట్రస్థాయి యోగాసన కార్యక్రమం, జిల్లా కేంద్రాల నుంచి గ్రామ/వార్డు సచివాలయాల వరకు యోగాసన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరిగాయి. యోగాను కేవలం వ్యాయామంగా కాకుండా జీవనశైలిగా మలచాలన్న సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాకరంగా చేపట్టిన భాగస్వామ రిజిస్ట్రేషన్ల ద్వారా కోటి 7లక్షల 41 వేల148 మంది పేర్లు నమోదు చేసుకున్నారు. జిల్లాల జనాభా ప్రతిపాదికన కోటి 4 లక్షల 93 వేల 947 మందితో రిజిస్ట్రేషన్లు చేయించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోగా, దీనిని అధిగమించి అదనంగా 2 లక్షల 47వేల 201 మంది పేర్లు నమోదు చేసుకున్నారు.

మరోవైపు 26 థీమాటిక్ యోగాసన కార్యక్రమాలు జరగ్గా 35,603 మంది పాల్గొన్నారు. పర్యాటక ప్రాంతాల్లో 56 కార్యక్రమాలు జరగ్గా 59,458 మంది పాల్గొన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో రేపు జరిగే రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధులు, ప్రత్యేక అతిథులుగా పతాంజలి బాబా రాందేవ్, యోగా అండ్ నేచురోపతి ప్రభుత్వ సలహాదారు మంతెన సత్యనారాయణ రాజు, ఇతర ప్రముఖులు పాల్గొంటారు.

**రాష్ట్రవ్యాప్తంగా 1.33 లక్షల వేదికలు**

ఈ కార్యక్రమానికి సమాంతరంగా జిల్లాల్లో జరిగే కార్యక్రమాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొననున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1.33 లక్షల వేదికల ద్వారా కోటి 7లక్షల 41వేల 148 మంది యోగాసనాలు వేయనున్నారు. ప్రతి జిల్లాలో సగటున 4,450 చొప్పున వేదికలు సిద్ధమయ్యాయి. విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి కార్యక్రమానికి సంబంధించి ఇందిరాగాంధీ స్టేడియం, అంబేద్కర్ ఆడిటోరియంలో కలిపి పదివేల మంది యోగసనాలు వేయనున్నారు. వీటితోపాటు జిల్లాల్లో జరిగే కార్యక్రమాల్లో సోలో ఫర్ఫార్మెన్స్?, బృంద ఫర్ఫార్మెన్స్?, ఉత్తమ ఛాయాచిత్రాలు, దృశ్యం, పాటలు, నినాదాలు, వక్తృత్వ, ఇతర పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందచేయనున్నారు.

**యోగాసన కార్యక్రమాలకు ఏపీ చిరునామా**

యోగాసన కార్యక్రమాలు, ఏర్పాట్లు, ఇతర అంశాల్లో ప్రభుత్వం జిల్లా అధికారుల మధ్య పోటీ పెట్టింది. రిజిస్ట్రేషన్లు, ట్రైనర్లకు శిక్షణ, పౌరుల మ్యాపింగ్, వేదికల ఖరారు, యోగా పోటీల కేటగిరిల్లో జిల్లాల మధ్య పోటీ పెట్టగా అన్ని కేటగిరీల్లో కలిపి ఏలూరు తొలిస్థానంలో నిల్చింది. పశ్చిమగోదావరి జిల్లా-2, శ్రీకాకుళం-3, మార్కాపురం-4, అనంతపురం జిల్లా 5వ స్థానంలో నిలిచింది. యోగాంధ్ర కార్యక్రమాలతో ముఖ్యంగా యువత, మహిళల్లో చైతన్యం కనిపించింది. మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాలు, యువజన సంఘాలు, ఇతర సంఘాలు యోగాంధ్ర కార్యక్రమాలను తమవిగా భావించి విజయవంతం చేశాయి. యోగా ద్వారా కుటుంబ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చన్న సందేశం ప్రజల్లోనికి వెళ్లింది. దీనివల్లే లక్ష్యానికి మించి రిజిస్ట్రేషన్లు జరిగాయి. యోగాసన కార్యక్రమాలకు ఏపీ చిరునామాగా మారింది.

# ఆర్థిక ప్రగతిపై లోకేష్ కొత్త రోడ్‌మ్యాప్

**విజయవాడ :** ఏపీలోని టీడీపీ కూటమిలో యువ మంత్రిగా ఉన్న నారా లోకేష్ జాతీయ స్థాయిలో తన పలుకుబడిని మరింతగా పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఏపీ మంత్రిగా ఆయన కేవలం రాష్ట్రానికే పరిమితం కావడం లేదు. అదే సమయంలో ఢిల్లీకి అనేక సార్లు వెళ్ళి వస్తున్నారు. కేంద్ర మంత్రులను విరివిగా కలుస్తున్నారు. అలాగే ప్రధాని నరేంద్ర మోడీతో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో కూడా సమావేశం అవుతున్నారు. తాను చురుకైన యువ నేతగా ఏపీ రాజకీయాల్లో ఉన్నాను అని తెలియచేసేందుకు ఈ పర్యటనలు లోకేష్ కి ఎంతగానో దోహదపడుతున్నాయన్న విశ్లేషణలు ఉన్నాయి.కేవలం దేశ రాజధాని ఢిల్లీకి మాత్రమే లోకేష్ పర్యటనలు పరిమితం కావడం లేదు, ఆయన వివిధ రాష్ట్రాలలో కూడా పర్యటిస్తున్నారు. రాష్ట్రానికి సంబంధించిన అంశాల మీదనే ఈ పర్యటనలు అని ప్రచారం జరుగుతున్నా వాటితో పాటుగా స్వామి కార్యం అన్నట్లు లోకేష్ ఆయా రాష్ట్రాలలో అధికారంలో ఉన్న నాయకులను ముఖ్యమంత్రులను కలుసుకుంటూ వారితే మమేకం అవుతూ యంగ్ డైనమిక్ లీడర్ గా తనను తాను ఆవిష్కరించుకునే ప్రయత్నం చేస్తున్నారు.ఇదిలా ఉంటే నారా లోకేష్ తాజాగా పశ్చిమ బెంగాల్ కి వెళ్ళారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సువేందు అధికారితో కోల్ కతాలో భేటీ అయ్యారు. ఇరువురు నేతలు రెండు రాష్ట్రాలకు సంబంధించిన విషయాలను చర్చించుకున్నారు. ఏపీలో అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి లోకేష్ సువెందుకు తెలిపారు. ఏపీలో అత్యధిక మందికి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని కూడా చెప్పారు. శిపశ్చిమ బెంగాల్ లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి కూడా అడిగి తెలుసుకున్నారు. ఏపీ బెంగాల్ మధ్య ఉన్న సాంస్కృతిక బంధాలను మరింత బలోపేతం చేద్దామని సువేందుని లోకేష్ కోరడం విశేషం. ఇదే సందర్భంలో పశ్చిమ బెంగాల్లో తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయ నిర్మాణానికి తగిన స్థలాన్ని కేటాయించాలని, తిరుమలలో పశ్చిమ బెంగాల్ భవన్ నిర్మాణానికి అన్ని విధాలా సాయం అందిస్తామని సువేందుకు లోకేష్ విన్నవించారు.ఇంతకు ముందు ముంబై పర్యటనకు వెళ్ళిన నారా లోకేష్ మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ తో కూడా భేటీ అయి అనేక అంశాలను ముచ్చటించారు. ఇలా లోకేష్ బీజేపీలో కీలకమైన రాష్ట్రాలకు చెందిన ఇద్దరు యువ ముఖ్యమంత్రులతో భేటీలు వేయడం రాజకీయంగా ఆసక్తిని కలిగించే అంశంగానే చూస్తున్నారు ఈ ఇద్దరు నేతలూ బీజేపీలో ఎంతో భవిష్యత్తు ఉన్న వారు కావడం విశేషం. ఇక ఏపీ నుంచి రాజకీయంగా ఎదుగుతున్న నేతగా లోకేష్ ఉన్నారు. దాంతో ఆయన జాతీయ స్థాయిలో అధికారంలో ఉన్న పార్టీ బీజేపీ పెద్దలతో పాటు యువ ముఖ్యమంత్రులతోనూ అదే రకమైన సాన్నిహిత్యం నెరపడం వెనక ముందు చూపు ఉందని అంటున్నారు. రానున్న రోజులలో ఆయన ఇదే తీరులో మరెంత మంది ముఖ్యమంత్రులను కీలక నేతలను కలుస్తారు అన్నది కూడా చర్చనీయాంశంగా ఉంది. ఏది ఏమైనా ఏపీకి చెందిన మంత్రిగా ఉన్న లోకేష్ తన పలుకుబడిని జాతీయ స్థాయిలో ఒక క్రమపద్ధతిలో విస్తరించుకుంటున్నారు అన్న మాట అయితే గట్టిగా వినిపిస్తోంది.

జాతీయ స్థాయిలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో పర్యటిస్తున్న మంత్రి నారా లోకేష్ ఏపీ ఆర్థిక ప్రగతిపై సరికొత్త రికార్డు రోడ్‌మ్యాప్‌ను ప్రకటించారు. ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ కోల్‌కతాలో నిర్వహించిన ఒక ప్రతిష్టాత్మక ప్రత్యేక సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. భారతదేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పానికి అనుగుణంగా.. ప్రస్తుతం 220 బిలియన్ డాలర్లుగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను భవిష్యత్తులో ఏకంగా 2.4 ట్రిలియన్ డాలర్ల మహా సామ్రాజ్యంగా విస్తరించడమే తమ కూటమి ప్రభుత్వ అంతిమ లక్ష్యమని లోకేష్ స్పష్టం చేశారు. ఈ అద్భుత వృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలంటూ పశ్చిమ బెంగాల్‌కు చెందిన పారిశ్రామిక దిగ్గజాలు, వ్యాపార వర్గాలకు ఆయన బహిరంగ పిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పెట్టుబడులకు ఏ విధంగా దేశంలోనే అత్యంత అనుకూలమైన గమ్యస్థానంగా మారిందో వివరించడానికి మంత్రి లోకేష్ సరికొత్తగా 3హ సూత్రాన్ని తెరపైకి తెచ్చారు. మొదటి 'హ' అంటే స్పీడ్ , రెండో 'హ' స్టెబిలిటీ , మూడో 'హ' సర్వీస్ అని ఆయన అభివర్ణించారు. మీరు మాతో చేతులు కలిపిన మరుక్షణమే.. అది కేవలం మీ ప్రైవేట్ ప్రాజెక్ట్ మాత్రమే కాదు, మా ప్రభుత్వ ప్రాజెక్ట్‌గా మారుతుంది. పారిశ్రామికవేత్తలు దశాబ్దాల తరబడి అనుమతుల కోసం తిరిగే రోజులకు ఏపీలో స్వస్తి పలికాం. స్పీడ్ గవర్నెన్స్ ద్వారా నిర్ణీత కాలంలోనే పనులు పూర్తి చేసి చూపిస్తాం అని లోకేష్ కార్పొరేట్ వర్గాలకు గట్టి నమ్మకాన్ని ఇచ్చారు. ఇదే తరుణంలో జాతీయ స్థాయిలో రాజకీయ స్థిరత్వాన్ని అందిస్తూ, దేశాన్ని సంస్కరణల వైపు నడిపిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని ఆయన ప్రత్యేకంగా కొనియాడారు.ఈ పర్యటనలో భాగంగా ఐసీసీ సదస్సుతో పాటు కోల్‌కతా కేంద్రంగా ఉన్న పలువురు ప్రముఖ జాతీయ స్థాయి పారిశ్రామికవేత్తలతో మంత్రి లోకేష్ ప్రత్యేకంగా వన్-టు-వన్ సమావేశాలు నిర్వహించారు. గ్రీన్ ఎనర్జీ, మాన్యుఫాక్చరింగ్, లాజిస్టిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాలకు చెందిన టాప్ సీఈఓలతో విడివిడిగా భేటీ అయ్యారు. రాబోయే ఐదేళ్లలో ఏపీలో 78.5 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించేందుకు తెచ్చిన నూతన ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ గురించి వారికి వివరించారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో భారీ గ్రీన్ ఎనర్జీ హబ్‌ను ప్లాన్ చేస్తున్న పారిశ్రామిక దిగ్గజాలు.. ఏపీలో ఉన్న సుదీర్ఘ సముద్ర తీరం, పోర్టు ఆధారిత మౌలిక వసతుల వైపు దృష్టి సారించేలా లోకేష్ తన ప్రతిపాదనలను ముందుంచారు.మంత్రి లోకేష్ ప్రతిపాదించిన ఈ 2.4 ట్రిలియన్ డాలర్ల విజన్, త్రీ ఎస్ ఫార్ములా కోల్‌కతా పారిశ్రామిక వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది. కేవలం విధానాల ప్రకటనలకే పరిమితం కాకుండా, అమరావతి రాజధాని నిర్మాణం, విశాఖపట్నంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్సిటీ స్థాపన, ఐటీ కారిడార్ల విస్తరణ వంటి ప్రత్యక్ష ప్రాజెక్టులను లోకేష్ ఈ పర్యటనలో ప్రొజెక్ట్ చేశారు. ల్యాండ్ అక్విజిషన్ వేగవంతం చేస్తామని, పారిశ్రామికవేత్తలకు ఎర్రటి తివాచీ పరుస్తామని మంత్రి లోకేష్ ఇచ్చిన భరోసాతో బెంగాల్‌కు చెందిన పలు మల్టీనేషనల్ కంపెనీలు త్వరలోనే క్షేత్రస్థాయి పరిశీలన కోసం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

## ప్రభుత్వ అనుమతులు లేని చెరువుల పనులు నిలిపివేత



**కాట్రేనికోన, ప్రజాజ్యోతి** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండల పరిధిలోని దొంతికుర్రు నుంచి పల్లం వెళ్లే రోడ్డులో ఏవిధమైన అనుమతులు పొందకుండా అక్రమంగా తవ్వుతున్న చెరువుల పనులను కాట్రేనికోన తహసిల్దార్ రవి కిరణ్ శనివారం నిలుపుదల చేయించారు. తమ పొలాలకు ఆనుకుని ఉన్న భూములను కొందరు వ్యక్తులు లీజుకు తీసుకుని చెరువులు తవ్వుతున్నారని గ్రామానికి చెందిన కేశనకుర్తి పద్మ కుమార్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని గ్రీవెన్స్ సెల్ లో పిర్యాదు చేశారు. ఆయన పిర్యాదును పురస్కరించుకుని తహసీల్దార్ రవి కిరణ్, ఎఫ్ డీఓ చలపతి లు ఆ ప్రాంతానికి చేరుకుని చెరువులు తవ్వుతున్న భూములను పరిశీలించారు. వాటిలో ఒక రైతుకు మాత్రమే చెరువు తవ్వకానికి అనుమతి పొందారని, మిగిలిన వారు ఏవిధమైన అనుమతులు పొందకుండా చెరువులు తవ్వుతిన్నట్లు గుర్తించారు. అనుమతులు పొందకుండా చెరువులు తవ్వినట్లయితే యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హెచ్చరించారు. చెరువుల తవ్వకం వల్ల తమ పంట భూములు చౌడుగా మారి మారతాయని, పంటలు పండవని స్థానిక రైతులు తహసిల్దార్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. చెరువుల తవ్వకం పనులను పూర్తిగా నిలుపుదల చేయించి తమకు న్యాయం చేయాలని తహసిల్దార్ ను కోరారు. అక్రమ చెరువులు తవ్వుతున్న వారి వివరాలు సేకరించామని, నివేదికను రూపొందించి ఉన్నతాధికారులకు పంపించి తదుపరి చర్యలు తీసుకుంటామని ఎఫ్ డీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెయ్యల రవికుమార్, దండుప్రోలు సత్యం, మల్లాడి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ప్రశాంతత కోసం యోగ తప్పనిసరి

**- యోగా గురువు యన్. దయాకర్**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 20 (ప్రజాజ్యోతి)** మానసిక ప్రశాంతత కోసం యోగ తప్పనిసరని యోగా గురువు యన్. దయాకర్ తెలిపారు. జూన్ నెల 21వ తేదీ జరుగు అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ముందస్తు వేడుకల్లో భాగంగా స్థానిక డాక్టర్ బి.జె.ఎస్. ఆర్ జూనియర్ కళాశాల నందు యోగ కార్యక్రమం నిర్వహించారు. యోగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ యోగ గురువులు ఎన్నో సంవత్సరాలు నుంచి పాఠశాలల్లో యోగ నేర్పిస్తున్నటువంటి యోగా గురువు ఎన్ .దయాకర్ వారి శిష్యులు , కళాశాల విద్యార్థులు, మరియు కళాశాల లోని గురువులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడు ఉన్నటువంటి మానసిక శారీరక సమస్యలు దృశ్యా యోగ అత్యవసమని ప్రతి ఒక్కరి యోగాసనం చేయాలని మానసికంగా దృఢంగా ఉండాలని దానికి యోగ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బిజివేముల వీరశేఖర్ రెడ్డి,లెక్చరర్స్ బి. గురవయ్య సుదర్శన్ ,జయసుబ్బారెడ్డి, రాయుడు,రమణమ్మ,మహేశ్వరి విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణే పోలీసుల మొదటి బాధ్యత సీఐ రామకృష్ణ





**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 20 (ప్రజాజ్యోతి)** సమాజంలో మహిళలు భయం లేకుండా జీవించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమని బద్వేల్ అర్బన్ సీఐ బి. రామకృష్ణ అన్నారు. శనివారం బద్వేల్ మున్సిపల్ కార్యాలయంలో మెప్మా అధికారుల ఆధ్వర్యంలో 'మహిళా సాధికారత – భద్రత' అనే అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి సీఐ రామకృష్ణతో పాటు అర్బన్ ఎస్ఐ చిరంజీవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఐ రామకృష్ణ మాట్లాడుతూ మహిళల రక్షణకు బద్వేల్ పోలీసులు ఎల్లప్పుడూ మొదటి ప్రాధాన్యత ఇస్తారని భరోసా ఇచ్చారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగినప్పుడే దేశానికి మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. మహిళలు వేధింపులకు గురైనా లేదా ఏదైనా ఆపదలో ఉన్నా భయపడకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సీఐ సూచించారు. ఇందుకోసం ప్రభుత్వం కేటాయించిన టోల్ ఫ్రీ నెంబర్లను ఉపయోగించుకోవాలని కోరారు.112 అత్యవసర పోలీసు సహాయం కోసం181 మహిళల ప్రత్యేక హెల్ప్‌లైన్ ఈ నెంబర్లు రోజులో 24 గంటలూ పనిచేస్తాయని, ఫోన్ చేసిన కొన్ని నిమిషాల్లోనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రక్షణ కల్పిస్తారని ఆయన తెలిపారు. ప్రస్తుత డిజిటల్ యుగములోఈ రోజుల్లో మహిళలు సోషల్ మీడియాను చాలా జాగ్రత్తగా వాడాలని ఎస్ఐ చిరంజీవి సూచించారు. ఫోన్లకు వచ్చే తెలియని లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దని అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు, ఫోటోలను పంచుకోవద్దని సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని మహిళలను స్వయం సమృద్ధి దిశగా నడిపిస్తూ, వారి భద్రత కోసం పోలీసులతో కలిసి ఇలాంటి మంచి కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు మెప్మా అధికారులను పోలీసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మెప్మా అధికారులు, ఆర్పీలు, మహిళా సంఘాల ప్రతినిధులు మరియు పట్టణ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త మృతి నివాళులర్పించిన మాజీ జెడ్పి విపక్షనేత కరుణం రామ్మోహన్ చౌదరి..



**కంబదూరు జూన్ 20:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల పరిధిలోని కుర్లపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త అనుబోలు వెంకటరమణ, శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పి విపక్షనేత కరుణం రామ్మోహన్ చౌదరి, మృతుని నివాసానికి వెళ్లి ఆయన భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# రైతన్నలకు అండగా నిలిచిన కూటమి ప్రభుత్వం





**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం పాతపట్నం** అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం అమలు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్ రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత -- ఎమ్మెల్యే ఎంజీఆర్ పాతపట్నం నియోజకవర్గంలోని 37,124 మంది రైతుల ఖాతాల్లో రూ.24.66 కోట్లు జమ -- ఎమ్మెల్యే ఎంజీఆర్ రైతులకు నేరుగా ఆర్థిక భరోసా కల్పిస్తున్న అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం ఎమ్మెల్యే ఎంజీఆర్ పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన 2026-27 మొదటి విడత అన్నదాత సుఖీభవ - 23 వ విడత పీఎం కిసాన్ నిధులు విడుదల కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేసిన కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, రైతులకు పెట్టుబడి భారం తగ్గించి వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన 37,124 మంది రైతుల ఖాతాల్లో ఈరోజు అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద రూ.24.66 కోట్లు ఆర్థిక సహాయం నేరుగా ప్రతి రైతు ఖాతాలోకి 7,000 వేలు రూపాయలు జమ కావడం ఆనందదాయకమని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమం కోసం సమన్వయంతో పనిచేస్తూ రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని, రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని వ్యవసాయ రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే గారు సూచించారు. అనంతరం పథకం లబ్ధికి సంబంధించిన చెక్కును రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ మరియు పాతపట్నం నియోజకవర్గం స్పెషల్ ఆఫీసర్ పి.వెంకటరమణ గారు, ఏ.డి. ఏ రాజగోపాల్ గారు, ఐదు మండలాల ఏ.వో లు మండల అధికారులు, రైతు సేవ కేంద్రాల సిబ్బంది, పకృతి వ్యవసాయ సిబ్బంది, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు...

# రైతు సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

ఎమ్మెల్యే పితాని

పోదూరు లో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ చెక్కు పంపిణీ



**పోదూరు(, ప్రజా జ్యోతి ), - జూన్ -19 :** రైతులకు అధిక ప్రాధాన్యత కల్పించే దిశగా ప్రధాని నరేంద్ర మోడీ సీఎం చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అహర్నిశలు కృషి చేస్తున్నారని, కూటమి ప్రభుత్వ పాలన రైతు రాజ్యమని చెప్పేందుకు గర్వపడుతున్నానని మాజీ మంత్రి, ఏపీ శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్, టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పోడూరులో ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శనివారం అన్నదాత సుఖీభవ.. పిఎం కిసాన్ ఆచంట నియోజకవర్గంలో 19,175 మంది రైతులకు రూ.12,75,19,000 మొదటి విడత పెట్టుబడి సాయం చెక్కు పంపిణీ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ, పంచాయితీ, పోడూరు సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. అధిక సంఖ్యలో ఆచంట నియోజకవర్గం నాలుగు మండలాల నుంచి రైతులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. పలువురు నాయకులు రైతులు సభను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో జగన్ చేసిన అప్పుల కారణంగా రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారంతో కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ఎన్నికల హామీని రెండేళ్లలో 90 శాతం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పింఛన్, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్, ఉచిత బస్సు ప్రయాణం తత్తర సంక్షేమ పథకాలను అమలు అమలు చేసినా కళ్ళుండీ చూడలేని, చెవి నుండి వినలేని దొంగల పార్టీ, గొడ్డలి పార్టీ కూటమి ప్రభుత్వం హామీలు నెరవేర్చలేదని అసత్య ప్రచారం చేయడం దుర్మార్గతకు నిదర్శనం అన్నారు. సాక్షి మీడియాతో అబద్ధ ప్రచారం చేస్తుందని, ప్రజలను మాయమాటలతో మభ్య పెడుతోందని దుయ్యబట్టారు. రైతులను ఆదుకోవడం అండగా నిలవడం కూటమి ప్రభుత్వానికి సాధ్యమన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో తేమ నూక పేరిట ధాన్యాన్ని పరుగు పేరిట దోపిడీ చేసిందన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతు తనకిష్టం వచ్చిన మిల్లుకు ధాన్యాన్ని అమ్ముకునే విసులుబాటు, అనే ధాన్యానికి 24 గంటల్లో సొమ్ములు జమచేసి అండగా నిలుస్తుంది అన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం గోతులు పోర్చలేని దుస్థితి.. రెండేళ్లలో కూటమి ప్రభుత్వం రహదారులే నిర్వించామని గర్వంగా చెప్పుకోగలుగుతున్నామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్లు బడేటి బుజ్జి, కేత మీరయ్య, టిడిపి మండల అధ్యక్షుడు రుద్రరాజు రమేష్ రాజు, మండల ప్రధాన కార్యదర్శి శీలం శ్రీనివాసరావు (వాసు), పోదూరు మండల క్లస్టర్ ఇంచార్జి దశిక రామమోహనరావు, జిల్లా ఉపాధ్యక్షుడు రుద్రరాజు రవిరాజు, ఏఎంసి డైరెక్టర్ బండి సత్యనారాయణ, టిడిపి తెలుగు రైతు విభాగం మండల అధ్యక్షుడు బొక్క సూర్యనారాయణ, పోదూరు, కవిటం, పండితవిల్లరు సొసైటీ అధ్యక్షులు దొమ్మేటి పురుషోత్తం, ఊడిగ శ్రీనివాసరావు, పిల్లి రామకృష్ణ, మాజీ సర్పంచులు సిహెచ్ సువర్ణ రాజు, ఆర్ సుజాత, కె. మోసేను, కుక్కల దుర్గారావు, జనసేన మండల అధ్యక్షుడు హరీష్, పోదూరు గ్రామ టిడిపి జనసేన, బిజెపి అధ్యక్షులు బొంతు కాశీ విశ్వనాథ్, బొక్క గణపతి, గుత్తుల వెంకటేశ్వరరావు, మహిళా సమైక్య మండల అధ్యక్షురాలు కడలి నాగలక్ష్మి, సొసైటీ మాజీ అధ్యక్షుడు దొంగ సూర్య ప్రసాద్, నాయకులు రుద్రరాజు వరహాల రాజు, చిలుకూరి ప్రసాదు, ఆచంట పెనుగొండ పెనుమంట్ర మండలాలకు చెందిన కూటమి నాయకులు రైతులు పాల్గొన్నారు.

# దాట్ల కృష్ణరాజు చంపినా ముద్దాయిలు అరెస్ట్

**ఇతర ప్రాంతాలనుండి పనికి వచ్చేవారి వివరాలు తీసుకోండి**

**యజమానులకు డిఎస్పీ చూచన**





**ఐ పోలవరం ప్రజాజ్యోతి** డా. బి. ఆర్. అంభేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం తీవ్ర సంచలనం కలిగించిన కొత్తమురమళ్ల గ్రామంలో ఈనెల 17న ఆక్వా రైతు దాట్ల కృష్ణంరాజు (64) ను చంపి, మృత దేహనికి తాళ్లుతో రాళ్లను కట్టి చెరువులో పడివేసిన ఘటనలో ముద్దాయిలను ఈరోజు తెల్లవారు జామున కాకినాడలో ఓ రూములో ఉండగా అరెస్ట్ చెయ్యడం జరిగిందని డిఎస్పీ టి. ఎస్. ఆర్. కె. ప్రసాద్ తెలిపారు..ఐ. పోలవరం స్టేషన్ లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ వివరాలు వెల్లడించారు. చెరువులవద్ద పనిచేస్తున్న విశాఖ జిల్లాకు చెందిన సాలపురెడ్డి బాజ్జితో పాటు మరో 17 సం" ల మైనర్ బాలుడను అరెస్ట్ చేసినట్లు డిఎస్పీ వెల్లడించారు.వారిని అరెస్ట్ చేసి విచారించగా చెరువు యజమాని అయిన కృష్ణంరాజు పని విషయం లో తరుచూ తమను తిట్టడంతో పని మానేసి చేసిన పనికి జీతం తీసుకుని వెళ్లిపోవాలని నిర్ణయించుకున్నామని, అందుకే తన భార్యను ముందుగా కాకినాడ పంపించేసామని అయితే జీతం ఫోన్ పే చేసే సమయంలో పిన్ నంబర్ చూడటంతో ఆ ఎకౌంట్ లో ఉన్న మిగతా లక్షలాది రూపాయలు కాజేద్దామనే ఉద్దేశ్యంతో యజమానిని రాడ్ తో కొట్టి హతమార్చడం జరిగిందని తెలిపినట్లు డిఎస్పీ వెల్లడించారు.మృతుడి మోటార్ సైకిల్ సైతం వేరేప్రాంతంలో పెట్టి, సెల్ ఫోన్ తీసుకుని వెళ్లిపోగా అవి, హత్యకు ఉపయోగించిన ఆయిదం సైతం స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు..అలాగే అప్పటికే రూ. 90 వేలు నగదు సైతం ముద్దాయిలు వేరే ఎకౌంట్కు బదిలీ చేసుకోవడం జరిగిందని, దానిని స్వాదీనం చేసుకోవలసి ఉందన్నారు..పనిలోకి వచ్చిన వారి పూర్తి వివరాలు తెలుసుకోకుండా వారిని పనిలోకి పెట్టుకుంటున్నారని, ఈ కేసును కరెక్ట్ గా అంచనావేసి, ముద్దాయిలను అరెస్ట్ చేసే వరకూ చురుకుగా వ్యవహరించిన ముమ్మిడివరం సి. ఐ. ఎం ఎం మోహన్ కుమార్, ఎస్సై ఎం వి వి రవీంద్ర బాబులను అభినందించారు.అలాగే ఇతర ప్రాంతాలనుండి వచ్చేవాళ్లను పనిలోకి పెట్టుకున్నప్పుడు వారి వివరాలు,ఎడ్రస్ తెలియడానికి ఆదార్ కార్డు, పోటోలు తీసుకుని పనులో పెట్టుకోవాలని యజమానులకు డిఎస్పీ సూచించారు..

## విధ్వంసం నుంచి వికాసంవైపు

-మొదటిపేజీ తరువాయి

వైఎస్సార్సీపీ హయాంలో రైతులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. భూమి తల్లితో సమానం, అలాంటి భూమికి ఎక్కువ యూరియా వేస్తున్నామని తెలిపారు. తాత్కాలిక ప్రయోజనం కోసం రైతులు ఎక్కువ యూరియా వినియోగిస్తున్నారన్నారు. ఎక్కువ రసాయనాలు వినియోగిస్తే, ఇతర దేశాలు మన ఉత్పత్తులను దిగుమతి చేసుకోవన్నారు. మన ఉత్పత్తులను ఇతర దేశాలు దిగుమతి చేసుకోకపోతే నష్టం జరుగుతోందన్నారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగంగుంట్లలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర, 'పీఎం కిసాన్- అన్నదాత సుఖీభవ' కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. " రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా తయారైంది. రైతులకు లాభసాటిగా ఉండాలని పామాయిల్ పంటను ప్రోత్సహిస్తున్నాం. పామాయిల్ పంటలో అంతర్గత పంటలూ వేసుకోవచ్చు. నా జీవితంలో ఇవాళ్టికి మించిన ఆనందం మరొకటి లేదు. ఇవాళ మూడు మంచి కార్యక్రమాల్లో పాల్గొన్నాను. యోగా, స్వచ్ఛాంధ్ర, అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొన్నాను. సంపద సృష్టించి, మీ కష్టాలు తీరుస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ.7 వేలు జమ చేశాం. పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ కింద రూ.3,125 కోట్లు విడుదల చేశాం. బటన్ నొక్కగానే 99.8 శాతం రైతులకు నిధులు జమయ్యాయి. రైతులకు ఏటా రూ.20 వేలు ఇస్తామని హామీ ఇచ్చి నిలబెట్టుకున్నాం. గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం సృష్టించింది. విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకెళ్తామని మీకు హామీ ఇచ్చాం. మమ్మల్ని నమ్మి 95 శాతం మంది ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించారు" అని చంద్రబాబు తెలిపారు.

"రైతులకు లాభసాటిగా ఉండాలని పామాయిల్ పంటను ప్రోత్సహిస్తున్నాం. పామాయిల్ పంటలో అంతర్గత పంటలూ వేసుకోవచ్చు. మనం ప్రకృతిసేద్యం వైపు మారాలి. సంజీవని ప్రాజెక్టు ద్వారా అందరి ఆరోగ్యాన్ని కాపాడుతాం. ఒకప్పుడు ఆంధ్రా అంటే వరి, తెలంగాణ అంటే మెట్ట పొలాలు. ఇప్పుడు ఆంధ్రాను డామినేట్ చేసి తెలంగాణ వరిని పండిస్తోంది. రైతులను కాపాడేందుకు ఎంతైన ఖర్చైనా వెనుకాడబోం. రొయ్యల ఫీడ్ ధరను కిలోకు రూ.12 పెంచితే, రూ.8కి తగ్గించాం. కిలో తోతాపుర మామిడికి రూ.4 ఇస్తున్నాం. రైతులను కాపాడుకునే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది."

**రైతులతో ముఖాముఖి**

అంతకుముందు లింగంగుంట్ల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సీఎం చంద్రబాబు సందర్శించారు. నెట్ జీరో కాన్సెప్టులో భాగంగా అంగన్వాడీలకు ఇండక్షన్ స్టవ్‌లను సీఎం పంపిణీ చేశారు. అంగన్వాడీ కేంద్రానికి ఇండక్షన్ స్టవ్, స్టీల్ పాత్రలు అందించారు. అనంతరం స్వయంగా రాగిజావ తయారుచేసి సీఎం చంద్రబాబు చిన్నారులకు ఇచ్చి, తానూ తాగారు. తరువాత చిన్నారులతో మమేకమైన సీఎం, వారితో కలిసి కింద కూర్చునే కాసేపు వారితో ముచ్చటించారు. తరువాత పచ్చదనం పెంపులో భాగంగా అంగన్వాడీ కేంద్రం ప్రాంగణంలో మొక్కను నాటారు. అనంతరం రైతులతో ముఖాముఖి నిర్వహించారు. లింగంగుంట్లలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన సీఎం, గానుగ ఎక్కి వేరుశెనగ, కొబ్బరినూనె ఉత్పత్తిని పరిశీలించారు. వ్యవసాయ క్షేత్రంలో రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో సీఎం చంద్రబాబు విత్తనాలు నాటారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై విస్తృత అవగాహన కల్పించాలి తహసిల్దార్ లక్ష్మీ లావణ్య



**తాళ్లపూడి,జూన్ 20, ప్రజాజ్యోతి న్యూస్** ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (సర్--2026) కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని తాళ్లపూడి సహాయ ఎన్నికల నమోదు అధికారి (ఏఈఆర్ఓ)లక్ష్మీ లావణ్య సూచించారు. శనివారం తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం గ్రామంలో నిర్వహించిన సర్--2026 అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఓటరు జాబితా శుద్ధీకరణ ప్రక్రియలో ప్రతి అర్హ ఓటరు తప్పనిసరిగా గణన ఫారాన్ని (ఎన్యుమరేషన్ ఫామ్) పూర్తి చేసి అవసరమైన ఆధార పత్రాలతో బూత్ స్థాయి అధికారి (బిఎల్ఓ) కు అందజేయాలని కోరారు. ఈ ప్రక్రియ ద్వారా ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు తదితర వివరాలు ఖచ్చితంగా నమోదు అవుతాయని వివరించారు.అనంతరం అన్నదేవరపేట గ్రామంలోఏఈఆర్వో గణన ఫారాల పంపిణీ, ధృవీకరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి ఫారాల పంపిణీ, వివరాల సేకరణను నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలు ఎన్నికల అధికారులకు పూర్తి సహకారం అందించి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిర్ణయం ఆమె పిలుపునిచ్చారు

## కామ్రేడ్ తారకనాథ్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం

ఎస్‌బీఐ యూనియన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**ఎమ్మిగనూరు, జూన్ 20 (ప్రజా జ్యోతి ):** ఎస్‌బీఐ యూనియన్ నాయకుడు కామ్రేడ్ తారకనాథ్ 22వ వర్ధంతి సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలో ఎస్బిఐ ఎమ్మిగనూరు, కోసిగి, గోనేగండ్ల మూడు బ్రాంచ్ మేనేజర్ ల ఆధ్వర్యంలో ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ నందు శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు, ఉద్యోగులు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా 80 మంది పైగా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, కామ్రేడ్ తారకనాథ్ కార్మిక హక్కుల కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమనిపేర్కొన్నారు. రక్తదానం చేసిన దాతలకు నిర్వాహకులు అభినందనలు తెలియజేసి, రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని అవగాహన కల్పించారు. కార్యక్రమం ముగింపులో కామ్రేడ్ తారకనాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా ఉద్యోగులు రమేష్ సాగర్ వసంత, రాజేశ్వరి,పవన్ కుమార్, మహేష్, మహేష్ కుమార్,రాజశేఖర్, నరసప్ప,వివేకనంద స్వామి స్వచ్ఛంద సంస్థ సభ్యులు తిరుమలు,ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది డాక్టర్ భార్గవి, దొరబాబు, అశోక్, సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలు

**- విజయవాడ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమం**

**- శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు**







**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు , ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర జన్మదిన సందర్భంగా విజయవాడ క్యాంప్ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు పాల్గొని ,శాలువాతో సత్కరించి వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లు రవీంద్ర ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని నిరంతరం సేవలందిస్తున్న ప్రజా నాయకుడని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటు లో ఉంటూ విశేష ప్రజాధరణ పొందుతున్నారన్నారు. గనులు ,భూగర్భ వనరులు , ఎక్సైజ్ శాఖల అభివృద్ధికి ఆయన తీసుకుంటున్న చర్యలు రాష్ట్రానికి ఎంతో మేలు చేస్తున్నాయన్నారు.

## సజ్జల రామకృష్ణ ను కలిసిన డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా రజక సంఘం అధ్యక్షులు కోటిపల్లి



**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రజిక సామాజిక వర్గ ఆత్మీయ సమావేశం తాడేపల్లి క్యాంప్ ఆఫీసులో నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ గౌరవనీయులు శ్రీ సజ్జల రామకృష్ణ ని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రజక విభాగ జిల్లా అధ్యక్షులు కోటిపల్లి నరేందర్ రెడ్డి. కోటిపల్లి నరేంద్రర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ వైయస్సార్సీపీ పార్టీలో కష్టపడి పనిచేసినవారికి గుర్తింపు ఉంటుందానడానికి నేనే కారణం అని తెలిపారు వై యస్ జగన్మోహన్ రెడ్డి అంటే తనకు ఏంటో ఇస్తామని పార్టీ ఆవిర్భావ దగ్గర నుండి పార్టీకి కష్టపడి పనిచేసానని తనను పార్టీ గుర్తించి డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా రజక సంఘం అధ్యక్షులుగా నియమించారాని తెలిపారు. నేను ఎప్పుడు పార్టీకి రుణపడి ఉంటానని అలాగే జిల్లలో రజకుల సమస్యలు గుర్తించి పరిష్కరిస్తానని తెలిపారు

# సంకుపర్తి గ్రామ గిరిజనుల భూములు అప్పనంగా ధారా దత్తం చేసినగిరిజన నేతరభూవ్యాపారి మారుతి

### జనసేన పార్టీ అధ్యక్షుడు మురళి ఆధ్వర్యంలో సంకుపర్తిగ్రామంలో గిరిజన రైతులు ధర్నా.

### దోచుకున్న భూములు తిరిగి గిరిజన రైతులకు అప్పగించాలిజనసేన పార్టీ డిమాండ్.

### మృతి చెందిన వ్యక్తులు బ్రతికి ఉన్నట్లు సృష్టించి భూముల రిజిస్ట్రేషన్.



**అనంతగిరి మండలం. జూన్ 20. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. పాడేరు డివిజన్. అరుకు నియోజకవర్గం. అనంతగిరి మండలం. అనంతగిరి మండలంలో 24.గ్రామపంచాయతీలుఉన్నాయి.22 గ్రామ పంచాయతీలు పరిస్థితి ఒకలా ఉంటే 23. 24 అనగా భీంపోలు.గుమ్మకోట పంచాయతీలపరిస్థితి భిన్నంగా ఉంటుంది కారణం ఆ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనుల భూములకు విపరీతమైన ధరలు పలకడం.అక్కడ నుండి సమస్య ప్రారంభమైంది ఎప్పుడు చూసినా కబ్జాలు. భూ సమస్యలు. భూదోపిడీలు దోపిడి పై ఫిర్యాదులు ఇది రెండు పంచాయతీల పరిస్థితి ఇటువంటి దోపిడీల వల్ల వందలాది మంది గిరిజనులు అన్యాయంగా భూములుకోల్పోయి లబోదిబోమంటున్నారు. ఈ విధంగా గుమ్మ కోట గ్రామపంచాయతీ పరిధి సంకుపర్తి గ్రామ గిరిజన రైతులకు సంబంధించిన 120.ఎకరాల భూమిని సుమారు పది సంవత్సరాల క్రితం గిరిజన నేతర భూముల వ్యాపారి మారుతి అనే వ్యక్తి మధ్యవర్తిగా వ్యవహరించి 15.మంది గిరిజన రైతులకు సంబంధించిన 120. ఎకరాల భూమిని మాయ మాటలు చెప్పి 10.000 వేలు 20.000 వేలు రైతులు చేతిలో పెట్టి పాపారావు అనే వ్యక్తికి భూముల మొత్తం ధారధతం చేసి ఉన్నారని గ్రామ ప్రజలు శనివారం నాడు అనంతగిరి మండల జనసేనపార్టీ అధ్యక్షుడు చిట్టెంమురళికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుకు స్పందించిన జనసేన పార్టీ శనివారం నాడు సంకుపర్తి గ్రామాన్ని సందర్శించి భూములు కోల్పోయిన రైతుల సమస్యలను తెలుసుకున్న అధ్యక్షుడు చలించిపోయి అక్కడికక్కడే రైతులతో కలిసి గ్రామములో ధర్నా కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో పాల్గొన్న రైతులు అమాయక గిరిజనులను మోసంచేసి.దోపిడీ చేసి భయభ్రాంతులు సృష్టించి. బలవంతంగా స్వాధీనపరచుకున్న భూములను తిరిగి ఇవ్వాలని. మధ్యవర్తిగా వ్యవహరించిన వ్యాపారి మారుతి పై కేసు నమోదు చేయాలని. చనిపోయిన వ్యక్తులను బ్రతుకు ఉన్నట్లు సృష్టించి దొంగ రిజిస్ట్రేషన్లు చేయించుకున్న వ్యాపారి పాపారావు పై చట్టపరిమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భారీ నినాదాలు చేశారు. ఈరోజు ఫిర్యాదులు. ధర్నాలు.రైతులు ఆగు మేము చేస్తున్నామంటే తీవ్రమైన భూ నష్టం జరిగిందని నేటికీ భూ సమస్యపై పోరాడుతున్నామని నినాదంలో పేర్కొన్నారు. జనసేన పార్టీ న్యాయం చేస్తుందని ఆశతో ఎదురుచూస్తుంటామని నినాదములు అన్నారు. అనంతరం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మురళి మాట్లాడుతూ సంకుపర్తి గ్రామ గిరిజన రైతులకు తీవ్రమైన భూ నష్టం జరిగిందని ఇటువంటి భూ దోపిడీలు జరుగుతుంటే అధికారి యంత్రాంగం ఏం చేస్తుందని ప్రశ్నించారు. సంకుపర్తి గ్రామ రైతులు ఇటువంటి భూఇబ్బందులు పడటానికి కారణం భూ వ్యాపారి అయినా మారుతి అనే వ్యక్తి మధ్యవర్తిగా వ్యవహరించి గిరిజన రైతులకు మోసం చేశారని. మోసం జరిగిన తీరును రాష్ట్ర జనసేన పార్టీ అధ్యక్షులు. మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తూ ఫిర్యాదు చేస్తామని అధ్యక్షుడు రైతులకు హామీ ఇచ్చారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన అనంతగిరిలో సోమవారం నాడు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి మంగళ. పార్టీ కార్యకర్త చంటి.గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

# సర్ మ్యాపింగ్ కార్యక్రమంలో పాల్గొన్నా తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్

### :-సర్ మ్యాపింగ్ కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించాలని సూచించిన అడివప్ప గౌడ్..



**కౌతాళం, జూన్ 20 ప్రజా జ్యోతి కౌతాళం** మండల పరిధిలోనే వల్లూరు గ్రామంలో నిర్వహిస్తున్న సర్ మ్యాపింగ్ కార్యక్రమాన్ని బూత్ నెంబర్ 13,14 లోశనివారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడివప్ప గౌడ్ మాట్లాడుతూ మ్యాపింగ్ ప్రక్రియ పురోగతి క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరు మరియు నమోదవుతున్న వివరాలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఎన్నికలు సంఘం నిబంధనలు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని తెలిపారు. సర్ 2025 కార్యక్రమం విజయవంతంగా అమలు కావాలంటే క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి కచ్చితమైన వివరాలను సేకరిస్తారని తెలిపారు. ముఖ్యంగా సమాచారాన్ని జాగ్రత్తగా ధ్రువకరించాలని సిబ్బందికి సూచించారు. ఎలాంటి పొరపాటు లేకుండా పనులను పూర్తి చేసి ఓటర్ జాబితా సమగ్రతను కాపాడాలని సూచించారు. సర్ 2025 కార్యక్రమంలో భాగంగా బూత్ లెవెల్ అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి మరణించిన, వేరే ప్రాంతాలకు మారిన మరియు డూప్లికేట్ ఓటర్లు వివరాలను కూడా పరిశీలిస్తారని తెలిపారు. అలాగే అర్హులైన కొత్త ఓటర్లను జాబితాలో చేర్చడంతో పాటు ఓటర్లు తమ వివరాలు సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలిస్తారని తెలిపారు.ఓటర్లు ఎన్యుమేరేషన్ ఫారం ను తీసుకున్న తర్వాత తమ గుర్తింపు కార్డు పాస్పోర్ట్ సైజు ఫోటోను ఇచ్చి అవసరమైన సమాచారం సంబంధిత పత్రాలను బిఎల్వోలకు అందించి, ప్రజలు పూర్తి సహకారం అందించాలని అడివప్ప గౌడ్ సూచించారు.సర్ మ్యాపింగ్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించి, సంబంధిత అధికారులకు అందజేస్తారని, ఇదే సర్ యొక్క ఉద్దేశమని అడివప్ప గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు తమ్ములు, బూత్ లెవెల్ అధికారులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 12 వ పిఆర్సీని తక్షణం అమలు చేయాలి

### యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ డిమాండ్.



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 20 (ప్రజాజ్యోతి)**ఉద్యోగ, ఉపాధ్యాయులకు 12 వ పిఆర్సీని తక్షణమే అమలు చేయాలని, పెండింగ్ బకాయిలను, డిఏలను వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ డిమాండ్ చేశారు. శనివారం ఉదయం ఆయన కడపకు విచ్చేసిన సందర్భంగా కడపలోని ఓంశాంతి నగర్ నందు గల హోం స్టే నందు ఆ సంఘ ముఖ్య కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కె.ఎస్.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు కూటమి ప్రభుత్వంపై అనేక ఆశలు పెట్టుకున్నారని, అయితే ప్రభుత్వం ఉద్యోగుల పట్ల వ్యవహరిస్తున్న తీరుతో ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర నిరుత్సాహంతో ఉన్నారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేసి, సమస్యలను పరిష్కరించడాన్ని విస్మరిస్తున్నారన్నారు. 12వ పిఆర్సీ గడువు ముగిసి మూడేళ్లు అవుతున్నా పిఆర్సీని అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. 11వ పిఆర్సీని సైతం అప్పటి వైసిపి ప్రభుత్వం మూడున్నర ఏళ్లు ఆలస్యంగా అమలు చేయడంతో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారన్నారు. పదవీ విరమణ పొందుతున్న ఉపాధ్యాయులు అలాగే సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు ఉద్యోగులకు జరుగుతున్న నష్టాన్ని దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం తక్షణం 12వ పిఆర్సీని ఏర్పాటు చేసి, పిఆర్సీ అమలయ్యే వరకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 29 శాతం మధ్యంతర భృతిని చెల్లించాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను కూటమి ప్రభుత్వం కొంతమేరకు చెల్లించినప్పటికీ, ఇంకా 25 వేల కోట్ల రూపాయల పైబడి బకాయిలు పేరుకపోయాయన్నారు. వీటి చెల్లింపులలో నిర్దిష్టమైన కాల వ్యవధి లేకపోవడం వల్ల పూర్తిస్థాయిలో బకాయిల చెల్లింపులు జరగడం లేదన్నారు. నాలుగు డిఏలు పెండింగ్ ఉన్నా పాలకులు కనీసం స్పందించడం లేదని విమర్శించారు. మూడు సంవత్సరాలుగా సరెండర్ లీవ్ చెల్లింపులు లేవని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు, పాత పెన్షన్ అమలు లాంటి విధానాలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. 2004 కు ముందు నియామక ప్రక్రియ పూర్తయిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపచేయాలనే కేంద్ర ప్రభుత్వ మెమో 57 సైతం అమలుకు నోచుకోలేదన్నారు. ముఖ్యమంత్రి ఆమోదం పొందినప్పటికీ కాలయాపనలో ఆంతర్యం ఏమిటన్నారు. ఉద్యోగులకు ఇచ్చిన హెల్త్ కార్డులపై ఉద్యోగులకు వైద్యం అందడం లేదన్నారు. నగదు చెల్లించి వైద్యం పొందిన మెడికల్ బిల్లులు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆమోదం పొందినప్పటికీ వాటి చెల్లింపుల్లో తీవ్ర జాప్యం జరుగుతున్నదని విమర్శించారు. దీనిపై కమిటీ నియమించినా ఎలాంటి పురోగతి లేదని పేర్కొన్నారు. కారుణ్య నియామకాలు చేపట్టడంలో ప్రభుత్వ అలసత్వం సరికాదన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలను కారణంగా చూపి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నిర్వహించాలని కోవడం తగదన్నారు. విద్యా శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి విద్యాహక చట్టం 23(1) సవరణకు కృషి చేయాలని కోరారు. చట్ట సవరణ జరిగే వరకూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు స్పెషల్ టెట్ పరీక్షను, ఆఫ్ లైన్ విధానంలో నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి చెప్పకపోతే పోరాటానికి సన్నద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, సహాధ్యక్షులు వై.రవికుమార్, డి.సుజాత రాణి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణారెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ కమిషనర్ ఆదేశాల మేరకు ఓటర్ పరిశీలన ప్రక్రియ ప్రారంభం చేయడం జరిగింది



**ప్రజా జ్యోతి )రాజుపాలెం,** మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో మండల స్థాయి అధికారులు ఆర్ ఐ గోపి, వీఆర్వో నాగలక్ష్మి, రాజుపాలెం గ్రామంలోని వీధులలో పర్యటించి ఓటరు దారులను వారి ఓటర్ కార్డును పరిశీలన చేసి వారి పేరు సరిగా ఉన్నదా లేదా అప్డేట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు కూటమి నాయకులు మండల టిడిపి కార్యదర్శి పగడాల శ్రీనివాసరావు గ్రామ పెద్దలు, దియా కొండయ్య, జంగం రవి పాల్గొన్నారు.

## మెలియాపుట్టి మండలంలో పంట కాలువల పనులకు 25 లక్షలు మంజూరు

మెలియాపుట్టి (ప్రతినిధి):పి. రవి కుమార్ రెడ్డి



**ప్రజా జ్యోతి జూన్ 20:** రానున్న ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సకాలంలో సాగునీరు అందించే లక్ష్యంతో మెలియాపుట్టి మండలంలోని 6 గ్రామాల పంట కాలువల జంగిల్ క్లియరెన్స్ మరియు మట్టి పనులకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు ?25 లక్షల నిధులు మంజూరు చేసింది. స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు గారి ప్రతిపాదన మేరకు కరజాడ, కుడ్డభ, చాపర, మెలియాపుట్టి, కోసమాల, పెద్ద పద్మాపురం గ్రామాల నీటి సంఘాల పరిధిలోని పంట కాలువలకు ఈ నిధులు మంజూరయ్యాయి. పనులను ఈరోజు ఇరిగేషన్ శాఖ ఈ.ఈ శ్రీ రంగనాథం గారు, ఏ.ఈ ఎస్.వి. రమణారావు గారు పరిశీలించారు. ఈ సందర్భంగా నీటి సంఘం అధ్యక్షులు, రైతులు, ౧ణూ శ్రీకాకుళం పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ అనపాన రాజశేఖర్ రెడ్డి, స్థానిక నాయకులు శ్రీ రేఖాన వాసు, శ్రీ దుక్క శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ పనులతో ఆయా గ్రామాల రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడి, పంట దిగుబడి పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## డయల్ యువర్ ఎమ్మెల్యే'కు సత్ఫలితం

### కన్నాయిగూడెంలో అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన

### తాగునీరు, అంగన్‌వాడీ సమస్యల పరిష్కారానికి హామీ



**ఎటపాక, జూన్ 20 (ప్రజాజ్యోతి):** ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న 'డయల్ యువర్ ఎమ్మెల్యే' కార్యక్రమం క్షేత్రస్థాయిలో మంచి ఫలితాలను ఇస్తోంది. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఎటపాక మండలం కన్నాయిగూడెం గ్రామానికి చెందిన ప్రజలు తాగునీటి కొరత, అంగన్‌వాడీ కేంద్రం దుస్థితిపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా అధికారులు వెంటనే స్పందించారు. రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆదేశాల మేరకు శనివారం వ్యవసాయ శాఖ అధికారి రమేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రవ్వ సుబ్బారావు కన్నాయిగూడెం గ్రామాన్ని సందర్శించి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో నెలకొన్న తాగునీటి ఎద్దడి పరిస్థితులను, అంగన్‌వాడీ కేంద్రం పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి గ్రామస్తుల నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గ్రామ సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించామని తెలిపారు. తాగునీటి సమస్యతో పాటు అంగన్‌వాడీ కేంద్రానికి సంబంధించిన ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కార చర్యలు చేపడతామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జనసేన మండల యువజన అధ్యక్షుడు కొమ్ము వెంకటేష్, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బండారు వీరభద్రం, కూటమి నాయకులు, స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే చొరవతో అధికారులు వెంటనే స్పందించి గ్రామానికి చేరుకోవడంపై గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న గుంతకల్ మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి



**గుంతకల్లు జూన్ 20 (ప్రజా జ్యోతి):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిష్టాత్మక "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా శనివారం గుంతకల్లు పట్టణం లోని ఎస్కేపీ ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో గుంతకల్లు టిడిపి మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి పాల్గొన్నారు. ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిం చే ఈ కార్యక్రమం లో ప్రజాప్రతి నిధులు, అధికారులు, విద్యార్థులు మరియు ప్రజలు పాల్గొని పరిశుభ్రతపై అవగా హన పెంపొందించడంతో పాటు సమాజానికి ఆదర్శంగా నిలవాలని ప్రభుత్వం పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మయ్య అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర" ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కళాశాల ఆవరణ లో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించి పరిసరాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు మరియు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ఈ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని గుమ్మనూరు నారాయణ స్వామి పిలుపునిచ్చారు.

## మండల ప్రజలకు రెవెన్యూ సేవలు సమర్థవంతంగా అందించాలి:ఆర్డీవో శ్రీనివాస్




**గుంతకల్లు జూన్ 20 (ప్రజా జ్యోతి):** మండలంలోని ప్రజలకు రెవెన్యూ సేవలు సమర్థవంతంగా అందించాలని ఆర్డీవో శ్రీనివాస్ రెవెన్యూ సిబ్బందికి సూచించారు. గుంతకల్లు తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రమాదేవి అధ్యక్ష తన శనివారం రెవెన్యూ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా గుంతకల్లు రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ శాఖ అనేది పరి పాలనకు పునాది అని ప్రజల కు ప్రభుత్వానికి మధ్య వారధి గా ఉంటూ అభివృద్ధి సంక్షేమ ఫలాలను అట్టడుగు స్థాయికి తీసుకెళ్లే శాఖని, భూ పరిపా లన, రికార్డుల నిర్వహణ, శాంతి భద్రతల పరిరక్షణ,భూ వివాదాల పరిష్కారం,వివిధ రకాల ధ్రువీకరణ పత్రాల జారీ,విపత్తు నిర్వహణ- ఉపశమనం ప్రభుత్వ పథకా ల అమలు, సమన్వయము ప్రభుత్వ ఆస్తుల రక్షణ వంటి విధులలో రెవెన్యూ ఉద్యోగు ల శ్రమను మరియు త్యాగాల ను గుర్తిస్తూ ప్రభుత్వము జీవోను జారీ చేయడం జరిగినదని మరియు రెవెన్యూ ఉద్యోగులు మరింత బాధ్యతాయుతంగా సమర్థ వంతంగా విధులు నిర్వహిం చాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి కళారూపాలతో ప్రజాచైతన్యం!..




**వి.ఆర్.పురం,జూన్20(ప్రజాజ్యోతి ప్రతినిధి)**ప్రజాసమస్యల పరిస్కారంకళారూపాలతో చైతన్య కోసం,కళారూపాలు ప్రదర్శించి, ప్రజలను పోరాటాలకు సిద్ధం చేస్తామని, వరరామచంద్రాపురం,మండల పి.ఎన్. ఎం,కార్యదర్శి సి.హెచ్.పవన్,అన్నారు.శనివారం అడవివెంకన్నగూడెంలో,సి.హెచ్,సుబ్బారావు,అధ్యక్షతన ప్రజానాట్యమండలి మండల కమీటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ ప్రజాచైతన్యానికి ప్రజా కళారూపాలు కీలకమని పేర్కొన్నారు.ఈసమావేశంలో సున్నం నరసయ్య,కారం సత్తిబాబు, మడకం శిరీష,సోడి ప్రణీత,కారం సత్తిబాబు,రేవు పవన్,కారం జంపన్నరాజు,బాడిస తరుణ్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు కడప జిల్లా అధ్యక్షులు గా జక్కుల కిరణ్



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 20 (ప్రజాజ్యోతి)** నేడు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్ గారు కడప జిల్లాలో పర్యటించి కడప జిల్లా మాలమహానాడు జిల్లా అధ్యక్షులు గా జక్కుల కిరణ్ ను ఎంపిక చేయడం జరిగినది.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులపై దాడులు, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు నిర్వీర్యం తదితర అంశాలపై మాట్లాడడం జరిగినది. అలాగే 22వ తేదీ సోమవారం పోరుమామిళ్లలో జరిగే మాలల ఆత్మీయ సమ్మేళనానికి జిల్లా వ్యాప్తంగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా నూతనంగా ఎంపిక కాబడిన జిల్లా అధ్యక్షులు జక్కుల కిరణ్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో తనకు జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు నల్లి రాజేష్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు మరియు మాల మహానాడు నల్లి రాజేష్ వర్గం బలోపేతానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజేంగ్ సెక్రటరీ గుండె నగేష్, రాష్ట్ర కార్యదర్శి సంపత్, పోరుమామిళ్ల జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, మాల మహానాడు జిల్లా ప్రధానకార్యదర్శి మోతపోతుల విజయరాజు, మోటపోతుల యోహాను, జక్కుల కిషోర్, చాటకొండు విజయ ప్రతాప్, జేమ్స్, కన్నా, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## 22 వార్డులో ఇంటింటికి ఓటరు ఫారాలు పంపిణీ చేసిన బిఎల్ఓ లు, టిడిపి నాయకులు



**గుంతకల్లు జూన్ 20 (ప్రజా జ్యోతి):** ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా జూన్ 15, 2026 నుంచి బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటి సర్వే మరియు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని ముమ్మరంగా చేపట్టారు. ఈ ఇంటింటి కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు వారి సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి ఆదేశాల మేరకు పట్టణంలోని 22 వ వార్డ్లో 59 మరియు 60 పోలింగ్ బూత్లోనందు బి ఎల్ ఓ లు సాయి కృపా, వర లక్ష్మి, టిడిపి నాయకులు 22వ వార్డు ఇన్చార్జి మాజీ కౌన్సిలర్, గుంతకల్లు పట్టణ ఉపాధ్యక్షురాలు గుత్తి యాస్మిన్,బిఎల్ఏ సైపుల్లా, బోయ సురేష్, మాజీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు గుజిరి మహమ్మద్ ఖాజా,కె. వలీ భాషా, వి. రహింతుల్లా, అజీమ్, సోహెల్, జాకీర్, నబి ఇంటింటికి వెళ్లి ఓటర్లు ఫోరంలు వార్డులోని ప్రజలకు ఇవ్వడం జరిగింది.

# మర్రిగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

### యోగతో ఆరోగ్యం, ధ్యానంతో ఏకాగ్రత సాధ్యం ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు





**పోలవరం జూన్ 19 ప్రజాజ్యోతి మర్రిగూడెం:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మర్రిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం యోగా కార్యక్రమాన్ని ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు వివిధ యోగాసనాలను ప్రదర్శించి యోగా ప్రాముఖ్యతను చాటిచెప్పారు.విద్యార్థులను ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు ఎస్. వెంకట్రావు మాట్లాడుతూ, యోగా భారతీయ సంస్కృతికి ప్రతీక అని, పూర్వీకులు అందించిన ఈ గొప్ప వారసత్వాన్ని భావితరాలకు అందించే బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. ప్రతిరోజూ యోగా, ధ్యానం చేయడం ద్వారా ఏకాగ్రత, క్రమశిక్షణ, మానసిక ప్రశాంతత పెంపొందుతాయని తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు కామేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సీత, శాంతి కాళేశ్వరరావు తదితరులు పాల్గొని విద్యార్థులకు యోగా యొక్క ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు.ఈ కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని యోగాసనాలను ఉత్సాహంగా అభ్యసించారు. యోగా దినోత్సవ వేడుకలు పాఠశాలలో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించాయి.

# సారా నవీన్ కుటుంబానికి ఆర్థిక సహాయం!..

### మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి!..




**వి.ఆర్.పురం,జూన్20(ప్రజాజ్యోతి ప్రతినిధి)**ఇటీవల ట్రాక్టర్ బోల్తా పడిన ప్రమాదంలో రేఖపల్లి గ్రామానికి చెందిన సారా నవీన్,మృతి చెందారు.అందరికీ తెలిసిన విషయమే గతకొన్ని రోజులక్రితం నవీన్ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చిన రంపచోడవరం,నియోజకవర్గం మాజీ శాసనసభ్యురాలు ఎన్ ధనలక్ష్మి,20తారీకు శనివారం,సారా నవీన్,భార్య రమ్యశ్రీ, కి10.000/-రూపాయలు ఆర్థికసాయాన్ని అందించిన మాజీ శాసనసభ్యురాలు ఎన్ ధనలక్ష్మి, ఈ ఆర్థిక సహాయాన్ని, వరరామచంద్రాపురం,మండలం వై.కా.పా మండలకమిటీ ఆధ్వర్యంలో నవీన్ కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా,మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, మాట్లాడుతూ నవీన్ కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఏఆపద వచ్చినా ఆదుకుంటుందని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో, వై.కా.పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ,(బాలు) ఆర్టిఐ విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ,రేఖపల్లి మాజీ సర్పంచ్ బేతి నాగేశ్వరరావు, మండల నాయకులు మోడెం నరేష్, ఎస్సీ సెల్ నాయకులు చీమల కాంతారావు,కార్యకర్తలు భేతి సారయ్య,మాజీ వార్డు మెంబర్స్ కొల్లుబోయిన కన్నంరాజు,భేతి తిరుపతయ్య సారా నరసింహారావు,నవీన్ తల్లిదండ్రులు సారా వెంకటేశ్వర్లు, సారా వెంకటలక్ష్మి,గంగుల నాగేశ్వరావు, కుటుంబ సభ్యులు సారా (పండు) రాజు మాజీ వార్డ్ మెంబర్ వేటకాని సుహాసిని,కల్లి చిన్నముత్యాలు,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### డోన్ నియోజకవర్గ రైతులకు రూ.23.40 కోట్ల ఆర్థిక సాయం

### ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి



**డోన్, జూన్ 20( ప్రజా జ్యోతి)**రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. డోన్ పట్టణంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ--పీఎం కిసాన్ తొలి విడత (2026-27) నిధుల విడుదల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. అన్నదాత సుఖీభవ--పీఎం కిసాన్ పథకం ద్వారా రైతుల పెట్టుబడి వ్యయ భారం తగ్గి, వ్యవసాయ కార్యకలాపాలు సులభతరం అవుతున్నాయని పేర్కొన్నారు.డోన్ నియోజకవర్గ పరిధిలోని 35,011 మంది రైతు లబ్ధిదారులకు తొలి విడత కింద రూ.23.40 కోట్ల ఆర్థిక సహాయం అందజేయడం సంతోషకరమని అన్నారు. రైతు కుటుంబాల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, రైతుల సంక్షేమానికి సంబంధించిన ప్రతి పథకం అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.రైతుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పద్య సాహిత్యంలో గుబ్బం ధర్మోజీరావు సేవలు చిరస్మరణీయం

### ఆచార్య డాక్టర్ చిలుకోటి కూర్మయ్య



**రాజోలు, ప్రజాజ్యోతి జూన్ 20 :** పద్య సాహిత్యంలో స్వర్గీయ డాక్టర్ గుబ్బం ధర్మోజీరావు సేవలు చిరస్మరణీయమని తెలుగు విశ్వవిద్యాలయం ఆచార్య డాక్టర్ చిలుకోటి కూర్మయ్య అన్నారు. ఈ మేరకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా రాజోలు అంబేద్కర్ సామాజిక భవనంలో దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకులు బత్తుల మురళీకృష్ణ ఆధ్వర్యంలో దళిత చైతన్య వేదిక నిర్వహించిన స్వర్గీయ డాక్టర్ గుబ్బం ధర్మోజీరావు సంస్మరణ సభకు రాజోలు నియోజకవర్గ షెడ్యూల్డు కులాల సంక్షేమ సంఘం అధ్యక్షులు పొలుమూరి శ్యాంబాబు అధ్యక్షత వహించారు. తొలుత దళిత చైతన్య వేదిక నాయకులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి, గుబ్బం ధర్మోజీరావు చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సాహిత్య సభలో పాల్గొన్న సాహిత్యవేత్తలు డాక్టర్ బండి సత్యనారాయణ, డాక్టర్ గూటం స్వామి, తంగిరాల సోని గుబ్బం ధర్మోజీ కవి సాహిత్యంలో చేసిన విశేష సేవలను కొనియాడారు సాహిత్యం ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని సాహిత్యవేత్తలన్నారు. స్వర్గీయ డాక్టర్ గుబ్బం ధర్మోజీరావు స్మారక పురస్కారాను పద్య కవి గొలకోటి శ్రీనివాస్ కు, ప్రముఖ వచన కవి నేలపూరి రత్నజీలకు దళిత చైతన్య వేదిక నాయకులు ప్రదానం చేశారు. అనంతరం ప్రస్తుత సమాజంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై కవి సమ్మేళనాని నిర్వహించారు. డిహెచ్పీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు దేవ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన కవి సమ్మేళనంలో సుమారు 30 మంది కవులు కవితాగానం చేశారు. అనంతరం నిర్వాహకులు కవులను జ్ఞాపిక శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వేదిక ఉపాధ్యక్షులు చిలకపాటి శ్రీధర్, వేదిక జిల్లా అధ్యక్షులు లిఖితపూడి బుజ్జి, ప్రధాన కార్యదర్శి బొడ్డపల్లి ప్రసాద్, మండల అధ్యక్షులు మందపాటి మధు, బొడ్డపల్లి పుల్లయ్య, చుట్టుగుళ్ల సత్యనారాయణ, ఎమ్మార్పీఎస్ఎస్ నాయకులు తెన్నేటి కిషోర్, దొండపాటి రాజారావు, బుంగ శ్రీనివాస్, గుబ్బం జాషువా, గోగి మోహన్, మెడబల శేఖర్, గొల్లమందల తాతారావు, బొంతు మణిరాజు,మట్టా సత్తిబాబు, కుసుమ పెరుమళ్ళ కుమార్, కలిగితి పళ్ళం రాజు, తోటే ప్రతాప్, మట్టా ఏడుకొండలు, కొల్లాబత్తుల సతీస్, రాపాక మహేష్, దీపాటి శివప్రసాద్, పొన్నమాటి భాస్కర్, బత్తుల రాజేష్, బత్తుల సరస్వతీ రావు, తాడి సహదేవుడు, కలగత బుల్లియ్య, డొల్ల జాన్ మార్టిన్, తదితరులు పాల్గొన్నారు.

# బేతంచర్లలో ఆపరేషన్ క్లీన్ స్వీప్‌కు విశేష స్పందన

పరిశుభ్రతే లక్ష్యం.. బేతంచర్లలో భారీ అవగాహన ర్యాలీ

స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా బేతంచర్లలో పారిశుద్ధ్య కార్యక్రమాలు






**బేతంచర్ల, జూన్ 20(ప్రజా జ్యోతి)** స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బేతంచర్ల నగర పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలు, జిల్లా అధికారుల సూచనలు, ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం చేపట్టారు.ప్రభుత్వం ప్రకటించిన మూడో శనివారం ప్రత్యేక కార్యక్రమాన్ని పురస్కరించుకుని స్థానిక పాత బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో భారీ పారిశుద్ధ్య అవగాహన ర్యాలీ నిర్వహించారు. నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్ నేతృత్వంలో జరిగిన ఈ ర్యాలీలో అధికారులు, సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ హరి ప్రసాద్ మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' ద్వారా బేతంచర్లను ప్లాస్టిక్ రహిత, పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. వ్యాపారులు, ప్రజలు చెత్తను రోడ్లపై వేయకుండా నగర పంచాయతీ చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే అందించాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా చిన్న హైస్కూల్ ఆవరణలో చెత్తను తొలగించి మొక్కలు నాటారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ మెహరున్నిసా, ఎమ్మార్వో కె. నాగమణి, ఎంపీడీవో ఫజల్ రహిమాన్, ఎంఈఓ అబ్రహం, సోమశేఖర్, యూపీహెచ్‌సీ వైద్యులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, బ్యాంకర్లు, కూటమి నాయకులు, మెప్మా సిబ్బంది, నగర పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, ఆశా వర్కర్లు, స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చెడు మార్గాలలో తిరిగే కుర్రకారులకు తల్లిదండ్రుల సమక్షంలో పోలీస్ వారి కౌన్సిలింగ్

సుమారు 15 మంది యువకులపై బైండోవర్ కేసులు......

యువతలో మంచి పరివర్తనే లక్ష్యంగా కూనవరం పోలీస్ అడుగులు.......





**కూనవరం,జూన్20( ప్రజా జ్యోతి)**కూనవరం మరియు విఆర్ పురం మండలాలకి సంబంధించిన కొంతమంది కుర్రవాళ్ళు అర్ధరాత్రి రెండు గ్రూపులుగా విడిపోయి నిత్యం గొడవలు పడుతున్నట్లు స్థానిక కూనవరం పోలీసువారికి పక్కా సమాచారం రాగా మొత్తం అందరి కుర్రవాళ్లను స్టేషన్ పిలిపించి, అలాగే వారి తల్లిదండ్రులను కూడా పిలిచి వారందరి సమక్షంలో కూనవరం పోలీస్ స్టేషన్ లో స్థానిక ఎస్సై బి రామకృష్ణ యువతకు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చిన అనంతరం కూనవరం ఎమ్మార్వో వద్ద మంచి ప్రవర్తన నిమిత్తం కొరకు బైండ్ ఓవర్ చేయడం జరిగింది. అనంతరం ఎస్ఐ మరియు ఎమ్మార్వోల సమక్షంలో యువకులతో. భవిష్యత్తులో ఎప్పుడు గొడవలు పడమని, ఒకరికొకరు స్నేహభావంతో ఉంటామని ఇటువంటి చెడు అలవాట్లకు వెళ్ళమని,పద్ధతిగా ఉండి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకువస్తామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి ఎమ్మెల్యే ముప్పిడి





స్వయంగా రోడ్లను ఊడ్చిన ఎమ్మెల్యే

**తాళ్లపూడి, జూన్20,ప్రజాజ్యోతి న్యూస్** ' స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రమైన తాళ్లపూడిలో నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు స్వయంగా చీపురు చేత పట్టి మండల అధికారులు, నాయకులతో కలిసి ప్రధాన వీధులను శుభ్రం చేసి ఆదర్శంగా నిలిచారు. మాటలకు పరిమితం కాకుండా చేతల్లో చూపిస్తూ పారిశుద్ధ్య కార్మికులకు నైతిక మద్దతు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ద్వారా వ్యాధుల నివారణ సాధ్యమవుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించి ప్లాస్టిక్ రహిత సమాజంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రజలకు పరిశుభ్రత ప్రాధాన్యతపై ప్రతిజ్ఞ చేయించి అవగాహన కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే అధికారుల బృందం నేరుగా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ చిన్నారులతో కలిసి నేలపై కూర్చుని, స్వయంగా ఒక చిన్నారికి పౌష్టికాహారం తినిపించారు. పిల్లలకు అందిస్తున్న అన్నం, పప్పు, కోడిగుడ్డు నాణ్యతను పరిశీలించారు. కేంద్రంలోని పరిశుభ్రత, తాగునీటి వసతి, గర్భిణులు–బాలింతల రికార్డులను తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రాలు అంటే పునాదులు. ఇక్కడ పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే భవిష్యత్ బాగుంటుంది. టీచర్లు, ఆయాలు చాలా బాగా చూసుకుంటున్నారని ఎమ్మెల్యే సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే తో పాటు తహసిల్దార్ లక్ష్మీ లావణ్య, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, కొవ్వూరు నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు, పార్లమెంట్ అధికార ప్రతినిధి నామన పరమేశ్వరరావు, తాళ్లపూడి టిడిపి మండల అధ్యక్షుడు సిద్దా దుర్గాప్రసాద్,కొటారు వెంకట్రావు,డిప్యూటీ ఎంపీడీఓ వీరన్న, పంచాయతీ కార్యదర్శులు సుభద్ర, రామలక్ష్మి, నవీన, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఉడత వీరేంద్ర, బిజెపి మండల అధ్యక్షుడు ఇందుగుల రామకృష్ణ, మాజీ ఎంపీపీ కొప్పాక కొట్నీస్,ఐ సి డి ఎస్ సూపర్వైజర్స్ అంగన్వాడీ టీచర్లు,కదలి కిరణ్ కుమార్, గోకవరపు జితేంద్ర రవి, కూచిపూడి గణపతి, నామా నరేంద్ర కుమార్,కందుల నాగు, బండారు అంజి, పోతుల గాంధీ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బుచ్చంపల్లిలో అంగన్వాడీ కేంద్రాల పరిశీలన..

స్థానిక నాయకులతో భూపేష్ సుబ్బరామిరెడ్డి చర్చలు



**ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలం బుచ్చంపల్లి గ్రామంలో శనివారం కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భూపేష్ సుబ్బరామిరెడ్డి పర్యటించారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన ఆయన అక్కడి పరిస్థితులను పరిశీలించి, చిన్నారులకు అందుతున్న సేవలు, మౌలిక సదుపాయాలు, పోషకాహార పంపిణీ తదితర అంశాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు, నిర్వహణ విధానం గురించి స్థానిక నాయకులతో చర్చించి, చిన్నారుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలకంగా పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా కేంద్రాల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు, సౌకర్యాల కొరత వంటి అంశాలను నాయకులు ఆయన దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని భూపేష్ సుబ్బరామిరెడ్డి హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు.అనంతరం టీడీపీ నాయకుడు వరుణ్ యాదవ్ నివాసానికి వెళ్లిన భూపేష్ సుబ్బరామిరెడ్డి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామయ్య యాదవ్, బుబుసనిపల్లి గ్రామ యువనాయకుడు సునీల్ కుమార్ రెడ్డి, చిన్న కామెర్లకు చెందిన రామాంజనేయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి, పార్టీ బలోపేతం, ప్రజలకు మరింత చేరువయ్యే కార్యక్రమాలపై నాయకులు పరస్పరం చర్చించుకున్నారు. అంగన్వాడీల స్థితిగతులపై భూపేష్ సుబ్బరామిరెడ్డి ఆరా

## ఏలేశ్వరం అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



**కాకినాడ జిల్లా జూన్ 20 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం పట్టణం అంబేద్కర్ నగర్‌లోని అంగన్వాడి కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పరిశీలించారు.ఈ సందర్భంగా అంగన్వాడి ప్రీ స్కూల్‌లో పాటించాల్సిన నియమాలు,నిర్వహణ విధానాలపై ఆమె ఆరా తీశారు.పిల్లలకు అందిస్తున్న పోషకాహారంపై వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే సత్యప్రభ, మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు.గుడ్లు, పాలు వంటి పోషకాహారాన్ని నిర్ణీత సమయాల్లో తప్పకుండా చిన్నారులకు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జ్యోతుల పెదబాబు, అలమండ చలమయ్య, బొదిరెడ్డి గోపి, మూది నారాయణ స్వామి, రుచి రమేష్, ఎండగుడి నాగబాబు, సామంతుల గోపి, జిగటాపు సూరిబాబు,పలివెల శ్రీనివాస్, నూకతాటి ఈశ్వరుడు, పెంటకోట శ్రీధర్,అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవ లో జయన్న సేవలు అమోఘం



**గుంతకల్లు జూన్ 20(ప్రజా జ్యోతి):** అనంతపురం జిల్లా లోని శెట్టూరు మండలం బచ్చేహల్లి గ్రామానికి చెందిన మారెప్ప గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల శస్త్ర చికిత్స చేయిం చుకుని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న గుంతకల్లు యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.జయన్న వాళ్ళ సొంత గ్రామానికి వెళ్ళి అతనిని పరామర్శించి నెలకు కిరాణ సరుకులు అందించి మరియు అదనంగా వెయ్యి రూపాయలు ఆర్థిక సాయం అందించి త్వరగా కోలుకోవా లని ధైర్యం చెబుతూ ఇంకా ఏదైనా అవసరం నా శక్తి మేరకు సహాయం చేయడానికి నేనెప్పుడూ సిద్దంగా ఉంటాన ని తెలిపారు. ఇటువంటి క్లిష్టమైన పరిస్థితుల్లో అండగా నిలిచి ధైర్యం చెప్పిన మానవ తా మూర్తి జయన్న కు మారెప్ప హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా టిడిపి నాయకుడు కంప్యూటర్ అరుణ్ పుట్టినరోజు వేడుకలు



**గుంతకల్లు జూన్ 20 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని ఆరో వార్డు వాల్మీకి సర్కిల్‌కు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు, మృధుస్వభావి కంప్యూటర్ అరుణ్ పుట్టినరోజు సందర్భంగా శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి అరుణ్ తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆయురారోగ్యా లతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని అరుణ్ కి శుభాకాంక్షలు తెలిపారు.

## అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం



**చింతూరు జూన్ 20 ప్రజాజ్యోతి** అన్నదాత కు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వ నాయకులు నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ పని చేస్తున్నారుని చింతూరు మండల టీడీపీ అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ పేర్కొన్నారు అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం కింద చింతూరు మండల రైతులకు రూ.1 కోటి 96 లక్షలు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందిస్తోంది అని తెలిపారు.ఈ సందర్భంగా చింతూరు మండల టీడీపీ అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ మాట్లాడుతూ రైతులకు పెట్టుబడి భారం తగ్గించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నిధులను కేటాయిస్తున్నారని పేర్కొన్నారు. రైతు కుటుంబాల ఆదాయం పెంచడంతో పాటు వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.రైతుల అభ్యున్నతి కోసం సాగునీటి ప్రాజెక్టులు, వ్యవసాయ మౌలిక సదుపాయాల అభివృద్ధి, మార్కెటింగ్ సౌకర్యాల కల్పన వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు లక్ష్మయ్య,ఎంఏఓ రత్న ప్రభ చింతూరు, మార్కెట్ కమిటీ సభ్యులు సల్మాన్ రాజు,సొసైటీ బ్యాంకు సభ్యులు చంద్రయ్య,అణిగి రాజు, సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రాల్లో మెనూ ప్రకారం ఆహారం అందించాలి!..

జడ్పీ.టి.సి వాళ్ళ రంగారెడ్డి!..



**వి.ఆర్.పురం,జూన్20(ప్రజాజ్యోతి ప్రతినిధి)**అంగన్వాడీ సెంటర్లలో మెనూ ప్రకారం పిల్లలకు ఆహారం అందించాలని,జడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి,సూచించారు.శనివారం తెలుగు దేశంపార్టీ మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,తో కలిసివరరామచంద్రాపురం,లోని పలు అంగన్వాడి కేంద్రాలను సందర్శించి,పరిశీలించారు.పిల్లకు ఇచ్చేఆహారాన్ని తనిఖీ చేశారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు.పిల్లలకు మెనూ ప్రకారం ఆహారం అందించాలని అంగన్వాడీ టీచర్లను ఆదేశించామన్నారు.ఈ కార్యక్రమంలో,వాణిజ్య విభాగం నియోజకవర్గ ఇంచార్జీ బీరక సూర్య ప్రకాష్ రావు,సూరిబాబు, శ్రీధర్,అప్పాజీ,భాను,తదితరులు పాల్గొన్నారు.

## 3వ శనివారం!.. స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర!..



**వి.ఆర్.పురం,జూన్20 (ప్రజా జ్యోతి (ప్రతినిధి)** ప్రతీనెలలో3వ శనివారం,స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలోభాగంగా,వి.ఆర్ పురం మండలంలోని వి.ఆర్.పురం ప్రధానర హదారి ప్రక్కన ఉన్న"డ్రైన్"పరిశుభ్రం చేయడం జరిగిందని,చెప్పారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, మాట్లాడుతూ మన పరిసరాలను మనమే శుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పరిసరాలు శుభ్రంగాఉంటే రోగాలు దరిచేరే అవకాశంలేదని,ప్రతీ కుటుంబం పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని పరిసరాల శుభ్రత మన బాధ్యతగా గుర్తించాలని సూచించారు.శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలతెలుగుదేశం పార్టీనాయకులు బృందం పేర్కొన్నారు.

## భాష్యం పాఠశాలలో ముందస్తు ఫాదర్స్ డే వేడుకలు





**ఎమ్మిగనూరు జూన్ 20(ప్రజా జ్యోతి ):** స్థానిక పట్టణంలోని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, రాయలసీమ వన్ జెడిఈఓ కవిత ఆదేశాల మేరకు భాష్యం పాఠశాలలో ఘనంగా ఫాదర్స్ డే ను జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జెడ్ ఈవో కవిత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ నెలలో వచ్చే మూడవ ఆదివారాన్ని అంతర్జాతీయ పితృ దినోత్సవం గా జరుపుకుంటామని తెలియజేశారు. నాన్న కుటుంబానికి వెన్నెముకనీ సృష్టిలో అమ్మ ప్రేమ ఎంత స్వచ్ఛమైనదో నాన్న బాధ్యత, త్యాగం కూడా అంతే గొప్పవని ఉదయం లేచిన మొదలు రాత్రి వరకు కుటుంబ భవిష్యత్తు కోసం పిల్లల ఆనందం కోసం ఆయన పడే పోరాటం వర్ణనాతీతం కుటుంబంలో అందరి అవసరాలు తీరుస్తూ తన కోరికలను ఇష్టాలను త్యాగం చేసి ఏకైక వ్యక్తి నాన్న అని నాన్న యొక్క గొప్పతనాన్ని విద్యార్థినీ విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఫాదర్స్ కు ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. గెలుపొందిన ఫాదర్స్ కు జెడిఓ కవిత మరియు ప్రిన్సిపల్ నాగరాజ్ చేతులమీదుగా బహుమతులను ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్దిలేటి స్వామికి పోటెత్తిన భక్తులు

**ఆలయ డిప్యూటీ కమిషనర్ ఎమ్. రామాంజనేయులు పర్యవేక్షణలో**

**ప్రశాంతంగా భక్తులకు శ్రీ స్వామి అమ్మవారి దర్శనం**



**బేతంచర్ల, జూన్ 20,(ప్రజా జ్యోతి)** బేతంచర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారులోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రం శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. తెల్లవారుజాము నుంచే వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు.భక్తులు స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి కుంకుమార్చనలు, అభిషేకాలు చేశారు. పూలదండలు, కొబ్బరికాయలు సమర్పించడంతో పాటు తలనీలాలు అర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోగా, దర్శనం కోసం క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈవో, డిప్యూటీ కమిషనర్ ఎం. రామాంజనేయులు స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ దర్శనం సజావుగా జరిగేలా చర్యలు చేపట్టారు. తాగునీరు, ప్రసాదాల పంపిణీ, పరిశుభ్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు.ఈ సందర్భంగా ఎం. రామాంజనేయులు మాట్లాడుతూ, శనివారం సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని తెలిపారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఆలయ యంత్రాంగం కృషి చేస్తోందని, భక్తుల సహకారంతో దర్శన కార్యక్రమాలు ప్రశాంతంగా పూర్తయ్యాయని పేర్కొన్నారు.

# అవినీతి అధికారులపై చర్యలు తీసుకోండి

**వెలుగు సిబ్బంది నిర్లక్ష ధోరణి**

**టిడిపి నాయకుల పిర్యాదులపై విచారణ....**

**విచారిస్తున్న జిల్లా అధికారులు....**






**చాగలమర్రి , జూన్ 20( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమరి పట్టణంలోని వెలుగు కార్యాలయంలో పొదుపు లక్ష్మి మహిళలకు ఇచ్చే రుణాల అవకతవకలపై,రుణాల విషయంలో ఏపిఎం నాగమ్మ తీరుపై ఇటీవల టిడిపి నాయకులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు.జిల్లా డిఆర్డిఏ పిడి ఆదేశాల మేరకు జిల్లా డిపిఎమ్ రంగారావు, స్త్రీనిధి ఏజీఎం నాగప్రసాద్ ,కోఆర్డినేటర్ విజయ్‌గోపాల్ శనివారం విచారణ చేపట్టారు. ఈ విచారణకు హాజరైన ఫిర్యాదుదారులైన టిడిపి నాయకులు మాట్లాడుతూ పొదుపు లక్ష్మి రుణాల విషయంలో ఏపిఎం టిడిపి నాయకుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రతి విషయానికి లంచం అడుగుతుందని ఆరోపించారు అలాగే ఎంతో కాలంగా ఐక్య సంఘం లీడర్లుగా ఉన్న వారిని తొలగించి నూతన ఐక్య సంఘాలను ఎన్నుకోవాలని సంబంధిత జిల్లా అధికారులకు కోరారు. ఇందులో టిడిపి నాయకులు చేస్తున్న ఆరోపణలపై వెలుగు సిబ్బందిని మందలించారు.తమ దగ్గర ఆధారాలు ఉన్నాయని అందుకు సంబంధించిన వారిని మీ దగ్గరికి తీసుకొని వచ్చి నిజాలు నిరూపిస్తే చర్యలు తీసుకుంటారా అని జిల్లా అధికారులను టిడిపి నాయకులు ప్రశ్నించారు. ఆధారాలతో నిరూపిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కరాకండిగా తెలియజేశారు. టిడిపి నాయకులు సిబ్బంది స్థానికంగా ఉండడం లేదని,సమయపాలన పాటించడం లేదని,ప్రజలకు ప్రభుత్వ పథకాలను గురించి తెలియజేయడం లేదని, ఎవరైనా రుణం కావాలని అడుగుతే లంచం కావాలని అడుగుతున్నారని చేసిన పిర్యాదులపై అందరి సమక్షంలోనే వెలుగు సిబ్బందిని ఆరోపణలపై వివరణ కోరారు.ఈ విచారణ సమయంలో టిడిపి నాయకుల కు,వెలుగు సిబ్బంది మధ్య వాదోపవాదనలతో కొద్దిసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది.అధికారులు సమయస్ఫూర్తితో వ్యవరించడంతో ఉద్రిక్తత సద్దుమనిగింది. మందలించారు.అందరూ పరస్పర సహాయ,సహకారాలు అందించుకుంటూ సమన్వయంతో పనిచేయాలి తప్ప అవినీతికి పాల్పడకుండా అర్హులందరికీ ప్రభుత్వం మంజూరు చేసే రుణాలను సంక్షేమ పథకాలను పక్షపాతం లేకుండా అందించాలని ఆదేశించారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని మీ ఇష్టం వచ్చినట్టు ప్రవర్తించడం సరైన పద్ధతి కాదని వెలుగు సిబ్బందికి హెచ్చరించారు.అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ వెలుగు సిబ్బంది వ్యవహారంపై ఎమ్మెల్యే అఖిల ప్రియ ద్వారా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని వారు తెలియజేశారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు మౌలాలి, హనీఫ్, జోసెఫ్, రాజేష్, ప్రకాష్, హుస్సేన్నా, జల్సా గౌస్,వెంకటేష్,రామకృష్ణారెడ్డి, వెలుగు సిబ్బంది,విఓఏలు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో మెరుగైన వసతులకు కృషి

**తెదేపా మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య**

**ఆవేర్ కాలనీ కేంద్రంలో తెదేపా మండల కమిటీ ఆకస్మిక తనిఖీ**



**ఎటపాక, జూన్ 20 (ప్రజాజ్యోతి):**రాష్ట్ర కూటమి ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నపిల్లలకు నాణ్యమైన విద్యను, గర్భిణులు, బాలింతలకు సరైన పోషకాహారాన్ని అందించడమే ధ్యేయంగా పనిచేస్తోందని తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య పేర్కొన్నారు. 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా శనివారం ఎటపాక మండలం తోటపల్లి పంచాయతీ పరిధిలోని ఆవేర్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రాన్ని తెదేపా మండల కమిటీ సభ్యులు ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అందుతున్న సేవలపై పిల్లలను, గర్భిణులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్‌వాడీ పిల్లలకు అందిస్తున్న విద్యా విధానాన్ని, ఆహార నాణ్యతను, పరిసరాల పరిశుభ్రతను నాయకులు స్వయంగా పరిశీలించారు. ఈ క్రమంలోనే మండల కమిటీ సభ్యులు చిన్న పిల్లలతో కలిసి కూర్చుని మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. అంగన్‌వాడీ కేంద్రాల సమగ్ర అభివృద్ధికి, అక్కడ కావాల్సిన అదనపు వసతుల గురించి కేంద్ర నిర్వాహకులను (టీచర్స్) అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో ఉన్న సమస్యలను రంపచోడవరం నియోజకవర్గ శాసనసభ్యులు మిరియాల శిరీషా దేవి భాస్కర్ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, నిధులు మంజూరు చేయించి అన్ని విధాలా అంగన్‌వాడీల అభివృద్ధికి పాటుపడతామని ఈ సందర్భంగా మండల కమిటీ హామీ ఇచ్చింది. ఈ తనిఖీ కార్యక్రమంలో ఎటపాక మండల క్లస్టర్ ఇన్‌ఛార్జ్ వల్లభనేని చందు, మండల ప్రధాన కార్యదర్శి కణితి మధు, గ్రామ కమిటీ అధ్యక్షులు దుద్దుకూరి సతీష్, సీనియర్ నాయకులు పురేటి వెంకటేశ్వరరావు, నల్లజాల ప్రసాద్, బూత్ కన్వీనర్ దుద్దుకూరి నగేష్, గజ్జల బాలయ్య, కొట్టే బాబు, అంగన్‌వాడీ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీఎం కిసాన్ సమాన్నిధి, అన్నదాత సుఖీభవ నిధులు విడుదల రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత

**ఎమ్మెల్యే బీవీ రైతు సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వాలు చరిత్రలో నిలవలేదు**




**ఎమ్మిగనూరు జూన్ 20 (ప్రజాజ్యోతి ):** మండలం పరిధిలోని కే. తిమ్మాపురం గ్రామంలో నిర్వహించిన పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన మరియు అన్నదాత సుఖీభవ పథకం 2026-27 మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు.మొదటగా రైతులతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకుని అనంతరం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాలను ఎల్‌ఈడి స్క్రీన్ ద్వారా ప్రత్యక్ష ప్రసారంగా వీక్షించారు. ఈ సందర్భంగా రైతుల బ్యాంకు ఖాతాల్లో పీఎం కిసాన్ రూ. 2,000తో పాటు అన్నదాత సుఖీభవ రూ. 5,000, 2026 - 27 మొదటి విడతగా మొత్తం రూ.7,000 నిధులు జమ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ నిధులను విడతల వారీగా రైతులకు అందిస్తున్నామని చెప్పారు. ?3,125.47 కోట్లు రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 మంది రైతుల ఖాతాల్లో జమ చేశామని, ఈ విడతలో ?7,000 విడుదల చేయడం జరిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ?14,000 అన్నదాత సుఖీభవతో పాటు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ?6,000 పీఎం కిసాన్ నిధులతో కలిపి ప్రతి రైతుకు మొత్తం ?20,000 ఆర్థిక సహాయం అందిస్తూ రైతు పక్షపాత ప్రభుత్వమని మరోసారి నిరూపించామని తెలిపారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 38,318 మంది రైతులకు ?25.63 కోట్లు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చంనాయుడుకి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.దేశానికి అన్నం పెట్టే రైతు సంతోషంగా ఉంటేనే సమాజం సుభిక్షంగా ఉంటుందని, రైతు సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వాలు చరిత్రలో నిలవలేదని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు వారిని 11 స్థానాలకే పరిమితం చేశారని విమర్శించారు.తదుపరి గ్రామంలోని పలు ప్రాంతాలను సందర్శించి పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రహదారులు, డ్రైనేజ్ సమస్యలు మరియు సంక్షేమ పథకాల అమలుపై అధికారులకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు.అనంతరం పార్టీ కార్యకర్తలతో సమావేశమై ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని, అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, పీఏసీఎస్ చైర్మన్లు, కురువ మల్లయ్య, వ్యవసాయ శాఖ ఏడీ మహమ్మద్ ఖాద్రి, ఏవో సరిత, శివశంకర్, ఎంపీడీవో, సచివాలయ సిబ్బంది, పార్టీ మండల అధ్యక్షులు కే వెంకటేష్ ,కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ యోగాను దినచర్యగా అలవర్చుకోవాలి

## – మానసిక ప్రశాంతతకు , శారీరక దృఢత్వానికి యోగా దోహదపడుతుంది

## – డిప్యూటీ ఎంపిడిఓ దుంపల అప్పన్న డిగ్రీ కళాశాలలో యోగాంధ్ర కార్యక్రమం

**పొందూరు ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండల కేంద్రంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో యోగాంధ్ర 2026 ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యోగాంధ్ర నోడల్ అధికారి డిప్యూటీ ఎంపిడిఓ దుంపల అప్పన్న ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా మానసిక ప్రశాంతతకు శారీరక దృఢత్వానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రతీ ఒక్కరూ తమ దైనందన జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని ,యోగా యొక్క విశిష్టతను ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్ మధుసూదన రావు మాట్లాడుతూ ఆధునిక కాలంలో పెరుగుతున్న ఒత్తిడిని అధిగమించడానికి యోగా ఒక అద్భుతమైన సాధనమని తెలిపారు. విద్యార్థులు ఏకాగ్రతను పెంపొందించుకోవడానికి యోగాసనాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఎకనామిక్స్ లెక్చరర్ డాక్టర్ సూర్యారావు స్వయంగా వివిధ రకాల యోగాసనాలు వేసి



చూపిస్తూ విద్యార్థులతో ఆసనాలు వేయించారు. ప్రాణాయామం ధ్యానం యొక్క ప్రాముఖ్యతను ప్రాక్టికల్ గా వివరించారు. ఈ కార్యక్రమంలో బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వాయిదా పడ్డ విచారణ

**కుక్కునూరు,ప్రజా జ్యోతి,జూన్ 20 :** మండలంలోని తొండుపాక పంచాయతీలో ఉపాధి హామీ పనులలో అవకతవకలు జరిగాయని,దీని ద్వారా పని చేయకుండానే నిధులు కాజేశారని ఫిర్యాదులు అందిన క్రమంలో మొదటిసారి విచారణ పూర్తయి నివేదిక అందిన అనంతరం శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలనకు ఏపీడి దామోదర్ వచ్చి కేసరి బాబురావు చెరువు,మండవ రామిరెడ్డి చెరువు,తీగలకుంట చెరువులలో ఏమాత్రం పని జరిగాయి అనేది పరిశీలించారు. అనంతరం గ్రామంలో విచారణకు వెళ్ళగా సమయాభావం కుదరకపోవడం తో ప్రజలు అందుబాటులో లేకపోవడం వల్ల విచారణ వాయిదా వేశారు. తదుపరి విచారణ మరలా ఉంటుందని ఏపీడి తెలిపారు. ఆయన వెంట ఏపీవో హరి మాధవరావు,ఫీల్డ్ అసిస్టెంట్ ఇరమరాజు,టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు,సిబ్బంది ఉన్నారు.



కలసపాడు మండలం, గోపవరపల్లె గ్రామంలో అత్యంత భక్తిశ్రద్ధల మధ్య జరుగుతున్న శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంలో బద్వేల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి కె. విజయమ్మ గారు మరియు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ శ్రీ కె. రితేష్ కుమార్ రెడ్డి గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ పెద్దల ఆత్మీయ ఆహ్వానం మేరకు శనివారం ఈ వేడుకకు విచ్చేసిన వీరికి గ్రామంలో ఘన స్వాగతం లభించింది. అనంతరం ఆలయ అర్చకులు శ్రీ రమణయ్య స్వామి గారి ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛారణల నడుమ జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో విజయమ్మ గారు, రితేష్ రెడ్డి గారు పాల్గొని స్వామివార్ల తీర్థప్రసాదాలు, ఆశీస్సులు స్వీకరించారు. పూజా అనంతరం వారు భక్తులతో కలిసి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఏపీ స్టేట్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ సాధనకారి రంతు గారు, కడప జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు సీతా వెంకటసుబ్బయ్య గారు, రంగసముద్రం ఎంపీటీసీ కల్వకురి రమణ గారు ఆకుల చంద్రుడు గారు, వెంకటేశ్వర్లు గారు, వెంకటసుబ్బయ్య గారు, కలసపాడు యువ నాయకులు శ్రవణ్ కుమార్ రెడ్డి గారు, మామిళ్లపల్లె మన్యం మల్లికార్జునెడ్డి గారు, లక్కాకుల వెంకటరామయ్య గారు, రాచూరు నీటి సంఘం అధ్యక్షులు అన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి గారు, తంబళ్లపల్లె గంగసాని వెంకటరెడ్డి గారు, ఉమామహేశ్వర్ రెడ్డి గారు, ఈగ సుబ్బారెడ్డి గారు అట్లూరు మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి గారు రైల్వే కాంట్రాక్టర్ మే రెడ్డి శ్రీనివాసలు రెడ్డి గారు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పీఎం కిసాన్,ం అన్నదాత సుఖీభవ, 6.91 కోట్ల రూపాయలు నిధులు మండల రైతుల ఖాతాలకు జమ

వ్యవసాయ అధికారి మహేష్..



**కంబదూరు జూన్ 20: (ప్రజా జ్యోతి ) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల వ్యాప్తంగా పిఎం కిసాన్,23వ విడత అన్నదాత సుఖీభవ, (2026-2027) 1వ విడత నిధులు పీఎం కిసాన్,10 వేల 434 మంది రైతులకు 2.09 కోట్లు మరియు అన్నదాత సుఖీభవ,9741 మంది రైతులకు 4.82 కోట్ల రూపాయలు పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, కంబదూరు మండల వ్యాప్తంగా, 6.91 కోట్ల రూపాయలు నిధులు నేరుగా రైతుల ఖాతాలకు జమ అయ్యాయని వ్యవసాయ అధికారి మహేష్ శనివారం మీడియాకు తెలిపారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి

### చిన్నారులకు భోజనం వడ్డించి ఆప్యాయంగా తినిపించిన ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు జూన్ 20 (ప్రజాజ్యోతి ):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పరిశుభ్రత, పారిశుద్ధ్యం, వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ మరియు ప్రజల భాగస్వామ్యాన్ని లక్ష్యంగా పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిరంతరం ముందుకు సాగుతోందని ఎమ్మిగనూరు శాసనసభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, పీఏసీ సభ్యులు డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం ఎమ్మిగనూరు పట్టణంలోని 12వ వార్డు మారెమ్మకొండ సమీపంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే బీవీ సందర్శించారు. అక్కడ చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, వంటగది, బాత్రూమ్‌లు, పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం అంగన్వాడీ వంటగదిలో భోజన ఏర్పాట్లలో స్వయంగా పాల్గొని, అంగన్వాడీ సిబ్బందితో కలిసి చిన్నారులకు భోజనం వడ్డించి ఆప్యాయంగా తినిపించారు. అనంతరం విద్యార్థులు, అంగన్వాడీ సిబ్బంది, స్థానిక ప్రజలతో కలిసి పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్యం పట్ల సామాజిక బాధ్యతను పెంపొందించేలా పరిశుభ్రత ప్రతిజ్ఞ చేయించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన, సంపన్నమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, పరిశుభ్రత, పారిశుద్ధ్యం, సామాజిక భాగస్వామ్యాన్ని ప్రభుత్వం చురుగ్గా ప్రోత్సహిస్తోందని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించిన "స్వచ్ఛాంధ్ర ఆరోగ్యాంధ్ర ఐశ్వర్య ఆంధ్ర" లక్ష్యాన్ని సాకారం చేయడానికి ప్రజలందరినీ భాగస్వాములను చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు, అంగన్వాడీ టీచర్, ఆయా, 12వ వార్డు ఇన్‌చార్జి, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సుద్దపల్లె గ్రామ ప్రగతి పథం

### కాటసాని కుటుంబం నిరంతర కృషి

### దేవగుడి కుటుంబం సహాయసహకారాలు

**పెద్దముడియం ప్రజా జ్యోతి న్యూస్** జమ్మలమడుగు నియోజకవర్గ అభివృద్ధికి దేవగుడి కుటుంబం ఏ విధంగా అంకితభావంతో పనిచేస్తోందో, అదే స్ఫూర్తితో సుద్దపల్లి గ్రామ సమగ్ర అభివృద్ధికి కాటసాని కుటుంబం కూడా నిరంతరం శ్రమిస్తోందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాసేవే ధ్యేయంగా, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాటసాని కుటుంబం.. దశాబ్దాల నాటి సమస్యలను పరిష్కరిస్తూ సుద్దపల్లి అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోంది. మూడు దశాబ్దాల పెండింగ్ పనులకు మోక్షం గత 30 సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోక, పెండింగ్‌లో ఉన్న ఎన్నో కీలకమైన సమస్యలను కాటసాని కుటుంబం ప్రత్యేక చొరవతో విజయవంతంగా పూర్తి చేసింది. గ్రామంలో సాధించిన ఎన్నో ఏళ్లుగా రైతులు ఎదుర్కొంటున్న పచ్చారం పొలం దారి సమస్యను పరిష్కరించి రైతులకు ఊరటనిచ్చారు.తూర్పు బజార్‌లో అధ్వాన్నంగా ఉన్న రహదారుల స్థానంలో నూతనంగా సిమెంట్ రోడ్లను నిర్మించారు. గ్రామస్థుల దాహార్తిని తీర్చేందుకు తాగునీటి పైప్‌లైన్ పనులను పూర్తి చేసి ఇంటింటికీ నీరందించేలా చర్యలు చేపట్టారు.కే.సీ. కెనాల్ అభివృద్ధి: కే.సీ. కెనాల్‌పై కాంపా నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేశారు. గ్రామీణ రహదారులు: అంతర్గత, గ్రామీణ రహదారులను నిర్మించి రవాణా సౌకర్యాలను మెరుగుపరిచారు.కళ్లముందే కనిపిస్తున్న ఈ ప్రగతి పనులు కాటసాని కుటుంబంపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింత బలపరిచాయి.సుద్దపల్లి గ్రామ అభివృద్ధికి నైతిక, రాజకీయ మద్దతును అందిస్తూ విశేషంగా సహకరించిన ఆదినారాయణ రెడ్డికి, అలాగే ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం క్షేత్రస్థాయిలో




కృషి చేస్తున్న భూపేష్ రెడ్డికి గ్రామ ప్రజలు హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వారి సమర్థవంతమైన నాయకత్వం, సేవాభావం, అభివృద్ధి పట్ల ఉన్న అంకితభావం సుద్దపల్లి గ్రామ ప్రగతికి మరింత బలాన్ని చేకూర్చాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.అభివృద్ధే లక్ష్యం... ప్రజాసేవే నిబద్ధత... సుద్దపల్లి ప్రగతే మనందరి సంకల్పం" అనే నినాదంతో గ్రామాన్ని మరిన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు నాయకులు, ప్రజలు కలిసికట్టుగా అడుగులు వేస్తున్నారు.

## విజయవాడ కృష్ణాలంక సాయికృష్ణ లాకప్ డెత్ పై సిబిఐ విచారణకు డిమాండ్? కొల్లు త్రినాధ వర్మ వైస్సాసీపీ స్టేట్ ఆర్.టి.ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ (జోన్ -2)



**అంబేద్కర్ కోనసీమ జిల్లా జూన్ 20(ప్రజా జ్యోతి ప్రతినిది)** కృష్ణాలంక లాకప్ డెత్ వెనుక ఉన్నా సూత్రదారులు ఎంత పెద్ద స్టేజి లో ఉన్నా వారిని దర్యాప్తు చేసి అసలు దోసులను చట్టం ముందు నిలబట్టె శిక్షించాలి, "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోమ్ మంత్రి వెంటనే రాజీనామా చెయాలి", రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయి , ప్రజలు మాన ప్రాణ భద్రత కూటమి ప్రభుత్వం లో కరువైనది , ప్రజలుకు ఇచ్చినటువంటి హామీలను తొంగలో తొక్కే ప్రజలను వెన్నెపోటు పొడిచింది, వైస్సార్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వర్యులు కృష్ణాలంక వెళ్లి సాయికృష్ణ కుటుంబాన్ని ఓదార్చి నేనున్నాను వైస్సార్ పార్టీ శ్రేనులు మీకు మీ కుటుంబానికి న్యాయం జరిగే వరకు మీకు తోడుగా ఉంటానని ఓదార్చి వాళ్లలో మనోధైర్యాన్ని నింపారు, విజయవాడ నడి బొడ్డులో కుత వేటు దూరంలో ని సి పి ఆఫీస్ ఏ సీ పి ఆఫీస్ డిజిపి ఆఫీస్ చంద్రబాబు నీవాసం దగ్గరలోనే, ఈ కృష్ణాలంక పోలీస్ స్టేషన్ పరిది ఉంది,ఇంత పెద్ద పోలీస్ వ్యవస్థ ఉండి,రాజధాని లోనే పోలీస్ వ్యవ్యస్తా కూటమి ప్రభుత్వం కుమ్మకై, సివిల్ కేసులకు సంబంధించి కూడా పోలీస్ స్టేషన్ పరిది లోనే జరుగుతున్నాయి, కనుక రాష్టంలో హోమ్ మంత్రి ఉందా, అసలు కూటమి ప్రభుత్వం ఉందా, అనే ప్రశ్నలకు తావిస్తుంది, అందుకు అన్నీ విధాలుగా విఫలమైన కూటమి ప్రభుత్వం హోమ్ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి అని వైస్సార్సీపీ రాష్ట్ర ఆర్ టి ఐ (జోన్ -2)వర్కింగ్ ప్రెసిడెంట్ డిమాండ్ చేశారు. రాష్టంలో బడుగు బలహీన మైనారిటీ వర్గం ల పై జరుగుతున్నా దౌర్జన్యాలు దహన కష్టా పెట్రోలు బాంబులుతో ఇల్లుని దగ్ధం చేయటం బీసీ మాజీ మంత్రి వర్యులు జో?గీ రమేష్ పై దాడులు, అంబటి రాంబాబు పై దాడులు, చంద్రబాబు నాయుడు దత్తత తీసుకున్నా ఊడిముడి గ్రామంలో 'గొల్లలాగా'పిలవబడే 'యాదవలను'కుల దోషణ చేసి వారు భార్యలను కూడా దూషించి దౌర్జన్యాలు చేసిన చంద్రబాబు నాయిడు సామాజిక వర్గం పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వంనకు హితవ పలికారు , ఇక మీదట ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల పై దాడులు ఆపాలని వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్య కర్తల పై దౌర్జనయం చేసి చంపటం మానుకోవాలి అని ప్రజా ప్రజాస్వామ్యాన్ని రక్షేంచే దిశగా అడుగులు వేయాలని కూటమి ప్రభుత్వం నకు హితవ పలికారు , లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేయవలసి వస్తుంది అని తెలియజేశారు.

## జిల్లాస్థాయిలో ప్రతిభ చాటిన ఎరిగేరి హై స్కూల్ విద్యార్థి శ్రీధర్




**కౌతాళం జూన్ 20 ప్రజా జ్యోతి** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన ఎరిగేరి విద్యార్థి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్),కర్నూలు ఆధ్వర్యంలో నిర్వహించిన "ఆరోగ్యానికి యోగ పాఠశాలలో యోగ" పోస్టర్ మేకింగ్ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (పియం శ్రీ),ఎరిగేరికి చెందిన పదవ తరగతి విద్యార్థి వై.శ్రీధర్ విశేష ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో మూడవ స్థానం సాధించాడు.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో వై. శ్రీధర్ కు నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రాన్ని అందజేసి సత్కరించారు. విద్యార్థి సాధించిన ఈ విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రమేష్ నాయుడు, కౌతాళం మండలం విద్యాశాఖ అధికారులు రామాంజనేయులు మరియు శ్రీమతి శోభారాణి హర్షం వ్యక్తం చేస్తూ, యోగ యొక్క ప్రాముఖ్యతను ప్రతిబింబించే విధంగా రూపొందించిన పోస్టర్ విద్యార్థి సృజనాత్మకతకు నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.రమేష్ నాయుడు పాల్గొని విద్యార్థిని అభినందించారు. విద్యార్థి విజయానికి సహకరించిన ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఎరిగేరి విద్యార్థి జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరచడం పాఠశాలకు గర్వకారణమని ఉపాధ్యాయులు, పాఠశాల విద్యా కమిటీ మరియు గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వం మంజూరు చేసిన స్థలము లో ఇల్లు నిర్మించుకుంటున్నాం తప్ప. గోడౌన్ నిర్మాణం కాదు.

### స్థలం అమ్మ లేదు. లీజుకుఇవ్వలేదు. స్థల యజమానురాలు నారాజి కాంతమ్మ వివరణ.



**అనంతగిరి మండలం. జూన్ 20. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం. కొండిబా పంచాయితీ. దమ్ముకు గ్రామానికి చెందిన నరాజీ కాంతమ్మకు 1980.సంవత్సరం లో అప్పటి ప్రభుత్వం ఇల్లు నిర్మించుకొనుటకు స్థలం మంజూరు చేసింది. అదే స్థలములో ఇల్లు నిర్మించుకొని జీవిస్తున్నామని అయితే అదే స్థలాన్ని మైదాన ప్రాంత వ్యాపారికి విక్రయించినట్టు. లీజుకు ఇచ్చినట్టు స్థానికులు ఆరోపణ చేస్తూ ఫిర్యాదు చేసిన నేపథ్యపద్యంలో పత్రికల్లో వెలువడిన వార్తకు స్పందిస్తూ నారాజి కాంతమ్మ ఆదివారం నాడు ప్రజా జ్యోతి దినపత్రికకుకలిసి వివరణ ఇచ్చారు. ప్రభుత్వ స్థలాన్ని అమ్మినట్లు గాని లీజుకు ఇచ్చినట్లు గాని ఆధారాలతో నిరూపిస్తే స్థలం ప్రభుత్వానికి తిరిగి అప్పగిస్తామని ఆమె అన్నారు.

# గొల్లప్రోలులో నాటు సారా విక్రేత అరెస్ట్ 5 లీటర్ల సారా స్వాధీనం



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)ప్రతినిధి. బోర శివారెడ్డి.** గొల్లప్రోలు గ్రామ శివార్లలో అక్రమంగా నాటు సారా విక్రయిస్తున్న ఒక వ్యక్తిని పోలీసులు శనివారం ఉదయం రంగులతో సహా పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుండి 5 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని, అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

**పోలీసుల కథనం ప్రకారం**

గొల్లప్రోలు ప్రాంతంలో నాటు సారా విక్రయాలు జరుగుతున్నాయనే నమ్మదగిన సమాచారం శనివారం ఉదయం 10:15 గంటల సమయంలో గొల్లప్రోలు సబ్ ఇన్‌స్పెక్టర్ కు అందింది. ఈ సమాచారంతో వెంటనే స్పందించిన ఎస్ఐ నౌడ్ రామకృష్ణ తన సిబ్బందితో కలిసి గొల్లప్రోలు గ్రామం శివార్లలో ఉన్న ఒక లేఅవుట్ వద్దకు చేరుకుని నిఘా పెట్టారు.

**పారిపోతుండగా పట్టుకున్న సిబ్బంది**

:పోలీసులు లేఅవుట్ పరిసరాలను తనిఖీ చేస్తుండగా, అక్కడ నాటు సారా అమ్మకం కోసం వేచి ఉన్న తాడిపర్తి గ్రామానికి చెందిన చింతల వెంకటేశ్వర రావు (50), తండ్రి చక్రం, పోలీసుల వాహనాన్ని చూసి భయాందోళనతో అక్కడి నుండి పారిపోవడానికి ప్రయత్నించాడు. అప్రమత్తమైన పోలీస్ సిబ్బంది అతనిని వెంబడించి చాకచక్యంగా పట్టుకున్నారు.

**కేసు నమోదు - దర్యాప్తు**

:అనంతరం నిందితుడిని సోదా చేయగా అతని వద్ద విక్రయించడానికి సిద్ధంగా ఉంచిన 5 లీటర్ల నాటు సారా లభ్యమైంది. పోలీసులు ఆ సారాను తక్షణమే స్వాధీనపరుచుకున్నారు. నిందితుడు వెంకటేశ్వర రావును అరెస్ట్ చేసి, స్టేషన్‌కు తరలించి అతనిపై చట్టరీత్యా కేసు నమోదు చేశారు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు పంపినట్లు మరియు ఈ ఉదంతంపై పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నట్లు, పోలీసులు తెలిపారు. అలాగే నియోజకవర్గంలో ఇలాంటి అక్రమ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఎస్ఐ. నౌడ్ రామకృష్ణ హెచ్చరించారు.

# అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ నిధులు విడుదల చేసిన ఎమ్మెల్యే సత్యప్రభ

--సీతంపేటలో రూ.20.78 కోట్ల తొలి విడత నిధులు విడుదల

--31,634 మంది రైతుల ఖాతాల్లో నేరుగా రూ.7000 చొప్పున జమ

--ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని రైతులకు ఎమ్మెల్యే పిలుపు

--ఫోన్ ద్వారానే ఎరువుల బుకింగ్ సౌకర్యం-రైతులకు సులభతర సేవలు



**కాకినాడ జిల్లా జూన్ 20(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు నియోజకవర్గం,శంఖవరం మండలం కత్తిపూడిలో నిర్వహించిన "రైతన్న మీకోసం" కార్యక్రమంలో భాగంగా 2026-27 సంవత్సరానికి సంబంధించిన అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ తొలి విడత ఆర్థిక సహాయ పంపిణీని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ లాంఛనంగా ప్రారంభించారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో మొత్తం 31,634 మంది రైతులకు రూ.20 కోట్ల 78 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ చెక్కును పంపిణీ చేశారు.రైతుల బ్యాంకు ఖాతాల్లో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.5,000, పీఎం కిసాన్ పథకం ద్వారా రూ.2,000 చొప్పున మొత్తం రూ.7,000 నేరుగా జమ కానున్నట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.ఖరీఫ్ సీజన్ ప్రారంభ దశలోనే రైతులకు పెట్టుబడి సాయం అందించాలనే లక్ష్యంతో అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగుతున్నాయని చెప్పారు.అలాగే ప్రకృతి వ్యవసాయాన్ని రైతులు విస్తృతంగా ప్రోత్సహించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తూ ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయాలని సూచించారు.ప్రకృతి వ్యవసాయం వల్ల సాగు వ్యయాలు తగ్గడంతో పాటు భూమి సారవంతం పెరిగి రైతులకు మెరుగైన ఆదాయం లభిస్తుందని తెలిపారు.రైతుల సంక్షేమం వ్యవసాయా భివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువుల సరఫరా కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు ఇకపై ఫోన్ ద్వారానే ఎరువులు బుక్ చేసుకునే సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చని చెప్పారు.దీంతో ఎరువుల కోసం దుకాణాల వద్ద వేచి ఉండాల్సిన అవసరం తగ్గడంతో పాటు సకాలంలో,పారదర్శకంగా ఎరువులు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు,వ్యవసాయ సేవలు అందించడంలో ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని స్పష్టం చేశారు.రైతులు ఆర్థికంగా బలోపేతం కావడమే ప్రభుత్వ లక్ష్యమని,వ్యవసాయ రంగ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖాదీ చిన్న పరిశ్రమల వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు,రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ,ఎంపీపీలు గొల్లపల్లి బుజ్జి,గంటిమల్ల రాజ్యలక్ష్మి,మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు, నియోజకవర్గ తెలుగు యువత కీర్తి వెంకట సుభాష్, ఈగల దేవుళ్లు,నాయకులు అలమడ చలమయ్య, బొదిరెడ్డి గోపి,బద్ది రామారావు,వీర్ల సూరిబాబు, మంతెన వెంకటరమణ,పైలా సాంబశివరావు, యిటంశెట్టి భాస్కర్ బాబు,గాబు కృష్ణమూర్తి, బొమ్మిడి సత్తిబాబు, బస్వా మహాలక్ష్మి ప్రసాద్,మైరాల కనకారావు, సాదనాల లక్ష్మీబాబు సూతి బూరయ్య,బొమ్మిడి లోవరాజు, కేళంగి జన,కంచిబోయిన శ్రీను పాటు వ్యవసాయ శాఖ అధికారులు జోకా అమృత, గాంధీ,ఏ రాజేష్,ఆర్ ఈశ్వరరావు,కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యోగాంధ్రతో బాధిత కుటుంబాల్లో నూతన ఆశలు

మావోయిస్టు హింస బాధితులకు అండగా జిల్లా యంత్రాంగం

కలెక్టర్ చొరవతో 6 గంటల్లోనే రూ.12 లక్షల ఎక్స్‌గ్రేషియా జమ

పోలీస్ రైడర్స్ బహుమతి మొత్తాన్ని బాధితురాలికి అందజేసిన పోలీసులు





**రంపచోడవరం, జూన్ 20 (ప్రజాజ్యోతి):**పోలవరం జిల్లాలో మావోయిస్టు హింసకు గురైన కుటుంబాల్లో నూతన ఉత్తేజం, ఆత్మవిశ్వాసం నింపేందుకు జిల్లా యంత్రాంగం వినూత్న చర్యలు చేపడుతోంది. బాధితులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే కాకుండా, వారిని సామాజికంగా బలోపేతం చేసే లక్ష్యంతో శనివారం రంపచోడవరంలో నిర్వహించిన 'యోగాంధ్ర' కార్యక్రమం విశేష విజయాన్ని సాధించింది. జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలకు చెందిన కుటుంబాల నుంచి మంచి స్పందన లభించింది.సుమారు 31 మంది బాధిత కుటుంబ సభ్యులు కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలు చేశారు. వారిలో మానసిక ప్రశాంతత, ఆత్మస్థైర్యం పెంపొందించే ఉద్దేశంతో ప్రత్యేకంగా యోగా శిక్షణ నిర్వహించారు.

**బాధితుల సమస్యలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి**

కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ బాధిత కుటుంబాలతో ముఖాముఖి సమావేశమై వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు, ఆర్థిక సహాయం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బాధితుల సమస్యలను సమగ్రంగా పరిశీలించి పరిష్కరించేందుకు త్వరలో ప్రత్యేక ఫిర్యాదుల పరిష్కార సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

**ఆరు గంటల్లోనే రూ.12 లక్షల ఎక్స్‌గ్రేషియా**

మావోయిస్టు హింస బాధితురాలు మడివి రోజాకు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియా నిధుల విడుదలపై కలెక్టర్ వెంటనే స్పందించారు. ఆయన ఆదేశాలతో అధికారులు వేగంగా చర్యలు చేపట్టడంతో కేవలం ఆరు గంటల్లోనే రూ.12 లక్షల ఎక్స్‌గ్రేషియా మొత్తం ఆమె బ్యాంకు ఖాతాలో జమైంది. ప్రభుత్వ యంత్రాంగం చూపిన చొరవపై బాధితురాలు ఆనందం వ్యక్తం చేశారు.

**పెద్ద మనసు చాటుకున్న పోలీస్ రైడర్స్**

సామాజిక బాధ్యత పట్ల తమ నిబద్ధతను జిల్లా పోలీసులు మరోసారి చాటుకున్నారు. ఇటీవల నిర్వహించిన చింతూరు అంతరశాఖ క్రికెట్ లీగ్‌లో విజేతగా నిలిచిన 'పోలీస్ రైడర్స్' జట్టు తమకు లభించిన రూ.51 వేల నగదు బహుమతిని బాధితురాలు మడివి రోజా ఆర్థిక సహాయం కోసం అందజేసింది. విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు విజేత జట్టు తరఫున ఓఎస్డీ పంకజ్ కుమార్ మీనా చేతుల మీదుగా రూ.51 వేల విలువైన చెక్కును రోజాకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

## గుండెపోటుతో పొలంలో రైతు మృతి



**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి జూన్ 20** బ్రహ్మంగారిమఠం మండలంలోని చౌదరవారిపల్లి గ్రామానికి చెందిన అన్నపురెడ్డి రామిరెడ్డి అనే రైతు గుండెపోటుతో మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తుల వివరాల ప్రకారం, రామిరెడ్డి తన వ్యవసాయ పొలంలో నారుమడిని సిద్ధం చేసుకునేందుకు వెళ్లారు. ఈ క్రమంలో ఆయనకు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో పొలంలోనే కుప్పకూలి మృతి చెందినట్లు తెలుస్తోంది. అదే సమయంలో పశువులను మేపేందుకు వెళ్తున్న ఓ మహిళ ఆయనను గమనించి గ్రామస్తులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న గ్రామస్తులు రామిరెడ్డి మృతదేహాన్ని ఆయన నివాసానికి తరలించారు.రామిరెడ్డి ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విడిపిస్తున్నారు ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి జన్మదిన వేడుకలు



**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి జూన్ 20** మైదుకూరు మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి జన్మదిన వేడుకలు బ్రహ్మంగారిమఠం ఐదు రోడ్ల కూడలి లో మండల వైఎస్ఆర్సీపి నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు పెద్దాయన అంటూ నినాదాలు తీశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపి మండలాధ్యక్షుడు రత్నకుమార్ యాదవ్, మండల ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, మైదుకూరు స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు భూమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, వైఎస్ఆర్సీపి యూత్ అధ్యక్షుడు పసుపులేటి వెంకటేష్, మండల రైతు విభాగం అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఎంపీటీసీ మనోహరాచారి, వైఎస్ఆర్సీపి నాయకులు బద్దెల శ్యాంసుందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎత్తపు సుదర్శన్ రెడ్డి, మాలే పాటి చంద్ర ఓబుల్ రెడ్డి, ధరిమిశెట్టి వీర, కృష్ణారెడ్డి (గంగిరెడ్డిపల్లి)ఎల్లటూరు మల్లికార్జునరెడ్డి, పెసల రవిశంకర్ రెడ్డి, ఎత్తపు సుబ్బారెడ్డి, కల్లూరి ఖాన్, అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వేడంగి హైస్కూల్ విద్యార్థులకు దాత ప్రతిభా పురస్కారం.



పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూన్ 20. వేడంగి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు గత 10వ తరగతి పరీక్ష ఫలితాలలో 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు శనివారం దాత గొట్టుముక్కల రామరాజు తమ తండ్రి స్మారకార్థం గొట్టుముక్కల వెంకట్రాజు స్మారక ప్రతిభా పురస్కారంగా ప్రశంసా పత్రాలు నగదు బహుమతులు అందచేశారు. బహుమతులు అందుకున్న విద్యార్థులలో అలవాల కావ్య రూ.15,000, జుత్తిగ లావణ్య. రూ.10000, పెద్ది బోయిన లక్ష్మీ ప్రసన్న రూ. 10000, చెల్లబోయిన ధానేశ్వరి నాగ గోగు లక్ష్మి 10000, కైల దుర్గ రూ.10000, తోట అభికుమార్ రూ.5000, చెల్లబోయిన మౌనిక రూ.5000,పోడూరి సత్య శ్రీలక్ష్మి రూ.5000,మల్లుల సుజాత రూ. 5000, తోకలపూడి గౌతమ్ రూ.5000మొత్తం 80 వేల రూపాయలు నగదు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుబ్బల రామచంద్రరావు మండల విద్యాశాఖాధికారి జి విజయ కుమార్ గారు విద్యా కమిటీ చైర్మన్ కొండేటి సత్య శ్రీజ స్థానికులు బొలిశెట్టి విశ్వేశ్వరరావు గొట్టుముక్కల సుబ్బరాజు సాగిరాజు కార్తీక్ వర్మ కె హరి యస్ యమ్ సి సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం

- జిల్లా ప్రజా రవాణాధికారి అప్పలనాయుడు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్** :ఎన్ని ఆరోగ్య సూత్రాలు పాటించిన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని జిల్లా ప్రజా రవాణాధికారి అప్పలనాయుడు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సాసా కార్యక్రమంలో భాగంగా పొందూరు మండల కేంద్రంలో శనివారం నాడు వెంకటేశ్వర కాలనీలో అంగన్వాడీ కేంద్రం 1 ను పరిశీలించారు. పాత అంగన్వాడీ కేంద్రంలో బాత్రూం లను పరిశీలించారు. పాత అంగన్వాడీ భవనంలో ప్రవేట్ వ్యక్తులు చెత్త ,కలప వేయడం పై అంగన్వాడీ కార్యకర్త పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని , వంతహంగడు , బాత్రూం లు ,పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రత , పారిశుద్ధ్యం పట్ల సామాజిక బాధ్యతను కలిగి ఉండాలన్నారు. స్వచాంధ్ర స్వర్ణాంధ్ర లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలన్నారు. ఈయనతో పాటు ఏ.డి.సి టి.ఎస్.ఆర్.ఎం రాజు ,రిటైర్డ్ ఏ.డి.సి పి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# ప్రైవేట్ కార్పొరేట విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలి

## ప్రభుత్వ గుర్తింపు లేకుండ నడుపుతున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలి

## ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్ షాబీర్ భాష డిమాండ్




**ఎమ్మిగనూరు జూన్ 20 (ప్రజాజ్యోతి ):** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఎమ్మిగనూరు పట్టణ సమితి ఆధ్వర్యంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు గఫూర్ అధ్యక్షతన స్థానిక వైయస్సార్ సర్కిల్ లో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ షాబీర్ భాష ముఖ్య ఆహ్వానితులుగా హాజరవ్వడం జరిగింది. అనంతరం ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్ షాబీర్ భాష మాట్లాడుతూ పట్టణంలో ఉన్నటువంటి ప్రవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలో అక్రమ ఫీజుల దోపిడిని అరికట్టడంలో విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు మరియు కొన్ని విద్యాసంస్థల కైతే ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకున్నా అడ్మిషన్లు చేసుకుని అక్రమంగా విద్యార్థి తల్లిదండ్రుల నుండి వేలాది రూపాయలు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులపై తీవ్ర ఒత్తిడి తీసుకొస్తున్నారు ప్రభుత్వా నియమ నిబంధనలు ఉల్లంఘించి అక్రమ ఫీజులు దోపిడి చేస్తున్నప్పటికీ పట్టణంలో ఉన్నటువంటి విద్యాశాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం ప్రవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలకు నిదర్శనం అన్నారు విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ లోపం వల్లే ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు వాళ్లకిష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారన్నారు ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాల్సినటువంటి విద్యాశాఖ అధికారులే ప్రభుత్వ విద్యారంగాన్ని గాలికి వదిలేసి ప్రవేట్ కార్పోరేట్ విద్యాసంస్థలు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి విద్యారంగాన్ని పూర్తిగా వ్యాపార రంగంగా మార్చేస్తున్నారు అన్నారు కావున ఇప్పటికైనా ప్రభుత్వ నియామ నిబంధనలు ఉల్లంఘించి ప్రభుత్వ గుర్తింపు లేకుండా అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అదేవిధంగా అక్రమంగా ఫీజులు తోపిడి చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకొని ప్రతి పాఠశాలలో ఫీజు యొక్క పట్టికను నోటీస్ బోర్డ్ లో పెట్టాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాశాఖ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు సాహిద్ భాష, హనుమంతు, ఇర్ఫాన్, ఈరన్న, రమేష్, సలాం భాష, వీరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ ప్రెస్ క్లబ్ సభ్యుల సంక్షేమమే మా ధ్యేయం

**: అధ్యక్షులు అచ్యుత రామారావు**

**ప్రమాదానికి గురైన జర్నలిస్ట్ వాసుకు ప్రెస్ క్లబ్ సభ్యుల భరోసా..**

**--నిత్యావసరాలు, బియ్యం పంపిణీ.**

**త్వరలోనే నూతన ఎన్నికలు.. ప్రెస్ క్లబ్ మరింత బలోపేతం.**




**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి) స్టాఫ్ రిపోర్టర్** కాకినాడ ప్రెస్ క్లబ్ (రిజిస్టర్డ్ నెంబర్ 383/2021) సభ్యుల సంక్షేమం మరియు క్లబ్ సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అచ్యుత రామారావు స్పష్టం చేశారు. విపత్కర పరిస్థితుల్లో ఉన్న జర్నలిస్టులను ఆదుకోవడమే క్లబ్ ప్రథమ కర్తవ్యమని ఆయన పునరుద్ఘాటించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, శస్త్రచికిత్స అనంతరం ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్న 'ఉదయం ధ్వని' స్టాఫ్ రిపోర్టర్ వాసును శనివారం క్లబ్ ప్రతినిధుల బృందం ప్రత్యక్షంగా కలిసి పరామర్శించింది. బర్మా కాలనీలోని ఆయన నివాసానికి వెళ్లిన ప్రతినిధులు, వాసు ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి, క్లబ్ తరఫున ధైర్యాన్ని అందించారు.

### సహాయక చర్యలు – తీర్మానం అమలు

ప్రెస్ క్లబ్ సభ్యులు ఎవరైనా అనారోగ్యం బారిన పడినా, లేదా ప్రమాదాలకు గురైనా తక్షణమే స్పందించి ఆర్థిక, సామాజిక సహాయ సహకారాలు అందించాలని క్లబ్ సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించిన సంగతి తెలిసిందే. ఈ తీర్మానంలో భాగంగానే జర్నలిస్ట్ వాసుకు క్లబ్ తక్షణ సాయం ప్రకటించింది. లక్ష్మీ హాస్పిటల్‌లో ఆపరేషన్ చేయించుకుని కోలుకుంటున్న వాసుకు 25 కేజీల నాణ్యమైన బియ్యం బస్తాతో పాటు, నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, పండ్లను క్లబ్ నేతలు అందజేశారు. వాసు కుటుంబానికి క్లబ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఎలాంటి అవసరమున్నా సంప్రదించాలని ప్రతినిధులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అచ్యుత రామారావు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామన్నారు. "సభ్యుల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడం మా బాధ్యత. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి సాయం అందించేలా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశాం" అని తెలిపారు. అనంతరం క్లబ్ ప్రధాన కార్యదర్శి శోభన బాబు, కోశాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. త్వరలోనే ప్రెస్ క్లబ్ నూతన ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తామని, ఆ తర్వాత క్లబ్ అభివృద్ధికి మరిన్ని పటిష్టమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

### జర్నలిస్ట్ వాసు ఆవేదన – కృతజ్ఞతలు

రోడ్డు ప్రమాదం జరిగిన తీరును, ఆ సమయంలో తాను పడ్డ ఇబ్బందులను జర్నలిస్ట్ వాసు క్లబ్ ప్రతినిధులకు వివరించారు ఈ కష్టకాలంలో ప్రెస్ క్లబ్ పెద్ద దిక్కుగా నిలిచిందని ఆయన భావోద్వేగానికి గురయ్యారు. క్లబ్ ప్రతినిధులు స్వయంగా తన నివాసానికి వచ్చి ఆప్యాయంగా పలకరించి, సరుకులు అందజేయడం తనకు కొండంత అండగా నిలిచిందని, క్లబ్ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని వాసు పేర్కొన్నారు.

### పాల్గొన్న ప్రముఖులు

జర్నలిస్టుల ఐక్యతను చాటిచెప్పేలా జరిగిన ఈ పరామర్శ కార్యక్రమంలో కాకినాడ నగరానికి చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆంధ్రభూమి రాజు, రామ్ జీ, అజయ్, శాస్త్రి, మనోహర్ రాజు, స్వామి, తిరుమలేశ్, సూర్యనారాయణ, నారాయణ, శివ, భాషా బషీర్ తదితరులు పాల్గొని వాసు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు

**- బీసీ సంక్షేమ శాఖా మంత్రి సవిత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం**

**- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ అశోక్ బాబు , రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు,పలు కార్పొరేషన్ ఛైర్మెన్లు**

**- టిడిపి కేంద్ర కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నేతలు సిబ్బందికి నూతన వస్త్రాలు పంపిణీ**







**అమరావతి , ప్రజాజ్యోతి న్యూస్:** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సతీమణి హెరిటేజ్ ఫుడ్స్ ఎం.డి నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలను బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సవితమ్మ తో పాటు ఎమ్మెల్సీ అశోక్ బాబు రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు,పలు కార్పొరేషన్ చైర్మన్లు కేక్ కట్ చేసి ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బీసీ శాఖామాత్యులు సవిత సౌజన్యంతో కేంద్ర కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆఫీస్ స్టాఫ్, హౌస్ కీపింగ్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బందికి నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారా భువనేశ్వరి సేవా భావం సరళత మహిళా సాధికారతకు ప్రతీక అని తెలిపారు. వ్యాపార రంగంలో విజయవంతమైన నాయకురాలిగా మాత్రమే కాకుండా ,సమాజానికి అండగా నిలవడం లో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేశారన్నారు. ఆమె చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు అనేక కుటుంబాలకు ప్రేరణగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షుడు, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బ్రహ్మం చౌదరి ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ ప్రేరేపి ఈశ్వర్ కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నారా భువనేశ్వరి కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# అన్నదాతలకు ఆర్థిక భరోసా కల్పించడమే అన్నదాత సుఖీభవ పథకం..

**:-మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చూడి సురేష్ నాయుడు**

**:-అన్నదాతల కష్టం గుర్తించిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం.సీనియర్ నాయకులు అడివప్ప గౌడ్,సింగిల్ విండో చైర్మన్లు వెంకటపతిరాజు,బోయ మారెప్ప.**



**కౌతాళం,జూన్ 20 ప్రజా జ్యోతి** శనివారం రోజున కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సూపర్ సిక్స్ హామీలో భాగంగా రైతన్నల కష్టం గుర్తించి, రైతు కష్టాన్ని తమ కష్టంగా భావించి రైతన్నల ఖాతాలో ఈరోజు రాష్ట్రం ప్రభుత్వం వాటాగా అన్నదాత సుఖీభవ పథకం కింద 14వేలు మరియు కేంద్రం ప్రభుత్వం పీఎం కిసాన్ కింద 6 వేలు ఇస్తూ సంవత్సరానికి 3 విడతలో 20వేలు ఆర్థిక సహాయం అందించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని తెలియజేస్తూ,ఏ రైతు విత్తనాల కోసం అప్పులు చేసి ఇబ్బందికి గురి కావొద్దని భావించి నిర్ణీత సమయంలో అర్హులైన ప్రతి రైతన్నకు శనివారం రోజున జమ చెయ్యడం జరిగిందని,గత ప్రభుత్వం రైతన్నలకు సుల్లుకబుర్లు చెప్పి కాలక్షేపం చేసిందని,గత ఐదేళ్లలో అన్నదాతలు అప్పులపాలై ఆత్మహత్య చేసుకున్నారని నేడు కూటమి ప్రభుత్వం అన్నదాతల కష్టం గుర్తించి నిర్ణీత సమయంలో విడుదల చేసిందని శనివారం రోజున కౌతాళం మండల కేంద్రం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మన రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ పథకం మరియు రైతున్నల కష్టం ఉపన్యాసం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కూటమి నాయకులు కార్యకర్తలు అన్నదాతలు మరియు వ్యవసాయ అధికారులతో వీక్షించడం జరిగినది. ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు క్లస్టర్ కురువ ఈరన్న,కరువ వీరేష్, నరసింహులు, నబీసాబ్, ఉరుకుంద అయ్యప్ప,సౌద్రి బసవరాజు,ముకన్న,గిరి,రమేష్, ఎరిగేరి బసవరాజు ,అమ్ముమలి, నభిసాబ్, రైతన్నలు రమేష్,నగేష్,రహ్మాన్, అబ్దుల్, రేవన్న, అంజప్ప మొదలగు వ్యవసాయ శాఖ అధికారులు వారు పాల్గొనడం జరిగినది

# సోమవరం గ్రామానికి రూ.45 లక్షలతో సిమెంట్ రోడ్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**--పనుల పురోగతిని స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే నెహ్రూ**



**కాకినాడ జిల్లా జూన్ 20 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**కిర్లంపూడి మండలం సోమవరం గ్రామ రూపురేఖలు మారేలా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రత్యేక చొరవ తీసుకున్నారు.ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా రూ.45 లక్షల వ్యయంతో గ్రామంలో సిమెంట్ కాంక్రీట్ రోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.శనివారం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్వయంగా గ్రామాన్ని సందర్శించి జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.ఉన్నత పాఠశాల నుండి బ్యాంకు వరకు అలాగే గ్రామ పంచాయతీ నుండి ఏలేరు నది వరకు నిర్మిస్తున్న సిమెంట్ రోడ్ల నాణ్యతను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.పనుల్లో నాణ్యత, వేగం విషయంలో అధికారులకు మరియు కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ "మాటలు కాదు–చేతల్లో చూపించడమే కూటమి ప్రభుత్వ విధానం.రెండేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకెళు _న్నాం.గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది.అందుకే గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, వంతెనలు, కాలువలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నాం. సోమవరం గ్రామంలో ఇకపై బురద రోడ్ల సమస్య ఉండదు. ప్రతి వీధి సిమెంట్ రోడ్డుతో మెరవనుంది. పనుల్లో నాణ్యత విషయంలో రాజీ లేదు. ఆలస్యం చేస్తే ఉపేక్షించేది లేదు" అని స్పష్టం చేశారు.గ్రామంలో దీర్ఘకాలిక సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. క్షేత్రస్థాయిలో స్వయంగా పర్యటించి పనులను పర్యవేక్షించిన తీరుపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జంపన సీతారామచంద్ర వర్మ, సూతి శ్రీను,జంపన రవి వర్మ,గంగిరెడ్ల దొరబాబు, మంచికంటి శ్రీను,జ్యోతుల చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరుకు కొత్తగా రెండు జిల్లా కోర్టులు మంజూరు -న్యాయమూర్తి కబర్ది,జూనియర్ సివిల్ జడ్జ్ హేమ



**ఎమ్మిగనూరు జూన్ 20(ప్రజాజ్యోతి):** కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్ది,జూనియర్ సివిల్ జడ్జ్ హేమ కలసి ఎమ్మిగనూరు పాత తహశీల్దార్ కార్యాలయ భవనాలను పరిశీలించారు. అనంతరం మొక్కలు నాటారు ఈ సందర్భంగా మాట్లాడుతు తాత్కాలికంగా ఈ భవనాల్లోనే రెండు కోర్టులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.జిల్లా కోర్టులు ద్వారా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారం వేగవంతం అవుతాయన్నారు.అప్పీల్స్ కోసం ఇకపై జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేదు ఎమ్మిగనూరు లోనే న్యాయ సేవలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ అడ్వకేట్ రషీద్, మల్లికార్జున, లక్ష్మీనారాయణ రెడ్డి, గురురాజారావు, తదితరులు పాలొగొన్నారు.

# శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి రూ. లక్ష విరాళం



**బేతంచెర్ల, జూన్ 20,(ప్రజా జ్యోతి)** బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారులో వెలసిన ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి శనివారం రూ. లక్ష విరాళం అందింది. కర్నూలుకు చెందిన దంపతులు ఆర్. నాగకృష్ణ, ఆర్. రేణుకాదేవి తమ కుమారుడితో కలిసి ఆలయానికి రూ.1,00,000 విరాళాన్ని సమర్పించారు. దేవస్థానం ఈవో, డిప్యూటీ కమిషనర్ ఎం. రామాంజనేయులు చేతుల మీదుగా దాతలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ డిప్యూటీ కమిషనర్ ఎం. రామాంజనేయులు దాతలకు స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందించి సత్కరించారు. ఆలయ అభివృద్ధి, నిత్యారాధన కార్యక్రమాల కోసం భక్తులు ఉదారంగా విరాళాలు అందించడం అభినందనీయమని ఈవో పేర్కొన్నారు.

# వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**బుట్టాయగూడెం జూన్20(ప్రజాజ్యోతి):-**వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసి రైతును అన్ని రకాలుగా అభివృద్ధి చెందేటట్టు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు.శనివారం మండల కేంద్రములోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ (రైతన్న మీకోసం) 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తొలి విడత నిధుల పంపిణీ కార్యక్రమానికి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులైన రైతులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటి రంగంగా తీర్చిదిద్దడం, రైతు కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అందులో భాగంగానే అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు నేరుగా ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు.పోలవరం నియోజకవర్గ పరిధిలోని బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, కొయ్యలగూడెం, పోలవరం, టి.నరసాపురం, కుక్కునూరు,వేలేరుపాడు, మండలాలకు చెందిన అర్హులైన రైతులకు 2026-27 ఆర్థిక సంవత్సరపు తొలి విడత నిధులు రూ.22.50 కోట్ల విడుదలయ్యాయని అన్నారు.ఈ నిధులు రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ కావడం వల్ల రైతులు వ్యవసాయ అవసరాలను తీర్చుకునేందుకు






ఉపయోగించుకుంటారని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పిఎం కిసాన్ వంటి పథకాలను అమలు చేస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా అదనపు సహకారం అందిస్తోందని ఆయన తెలిపారు. రైతులకు ఆర్థిక భరోసా కల్పించడమే కాకుండా వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.పోలవరం నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, సాగునీటి వనరుల అభివృద్ధి, కాలువల మరమ్మతులు, ఎత్తిపోతల పథకాల నిర్వహణ, వ్యవసాయ విద్యుత్ సరఫరా మెరుగుదల వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు పడుతున్నా ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు.వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకువచ్చి రైతును ఇంకా ముందుకు తీసుకు వెళ్లడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటి వైస్ చైర్మన్ కొండేపాటి రామకృష్ణ,మాజీ ఎఎంసి చైర్మన్ పారేపల్లి రామారావు, మండల టిడిపి అధ్యక్షులు మొగపర్తి సోంబాబు, నాయుడు రామకృష్ణ గౌడ్,టిడిపి సీనియర్ నాయకులు జయవరపు శ్రీ రామ్ మూర్తి, కాళ్ళీడి రాంబాబు,సొసైటీ అధ్యక్షులు దుగ్గిన శ్రీనివాస్, సరిపల్లి సత్యనారాయణ రాజు, ఎఎంసి డైరెక్టర్లు తొమ్మిదేళ్ళ శ్రీను,జట్ల సత్యనారాయణ, కూటమి నాయకులు పూనెం రాజా,తీగల గోపాలకృష్ణ,సంకుల రామకృష్ణ,రాయి సుబ్బారావు,నాలి శ్రీనివాస్,వ్యవసాయ శాఖ ఏడి బుజ్జిబాబు,తహశీల్దార్ భ్రమ ద్వారా,ఇంచార్జ్ ఎంపిడిఓ కిరణ్,ఏవోలు బాలాజీ,బాలరాజు,గంగాధరం,ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్ల పాలనలో కార్మికులకు చేసింది ఏమిటని విజయోత్సవ సభలు నిర్వహిస్తున్నారు?

### వేతనాలు పెంచలేదుపర్మినెంట్ చేయలేదు ఇంటి స్థలాలు ఇవ్వలేదు మరి ఏ విజయోత్సవాలు చేస్తున్నారు?

### మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై నిరసన

**మదనపల్లె జూన్ 20 ప్రజా జ్యోతి** రెండేళ్ల పాలనలో కార్మికులకు చేసింది ఏమిటని విజయోత్సవ సభలు నిర్వహిస్తున్నారు? వేతనాలు పెంచలేదు పర్మినెంట్ చేయలేదు ఇంటి స్థలాలు ఇవ్వలేదు మరి ఏ విజయోత్సవాలు చేస్తున్నారని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ ఆరోపించారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర సమితి పిలుపు మేరకు శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా విజయోత్సవ సభలు నిర్వహించడం విడ్డూరంగా ఉందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, డైలీ వేజెస్, కంటింజెంట్ కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రభుత్వం వాటి పరిష్కారంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. డైలీ వేజెస్, కంటింజెంట్ కార్మికులను ఆప్కాస్‌లో చేర్చడంపై స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదన్నారు.మున్సిపల్ కార్మికులకు ఇంటి స్థలాలు ఇవ్వలేదు, పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించలేదు, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అదనపు పారిశుద్ధ్య కార్మికులను నియమించలేదు. ఫలితంగా ఉన్న కొద్దిమంది



కార్మికులపై అధిక పనిభారం పడుతోందన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకుడు మస్తాన్, జిల్లా కార్యదర్శి దేవా మాట్లాడుతూ రోజూ పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజారోగ్యాన్ని కాపాడుతున్న కార్మికుల జీవితాల్లో ఎలాంటి మార్పు తీసుకురాలేని ఎన్నికల హామీలో భాగంగా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ను పర్మినెంట్ చేయాలని కోరారు.కార్మికుల సమస్యలను పరిష్కరించి, ఇచ్చిన హామీలను అమలు చేసి, వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలనీ కోరారు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లకు కనీస వేతనం అమలు చేయాలని, డైలీ వేజెస్ వర్కర్స్ కు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముభారక్,పట్టణ కార్యదర్శి తిరమల, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి.శ్రీనివాసులు, ప్రసాద్, వాసు, ఇంద్రాణి,జానకి, నర్సింహులు, రాదా,చంద్ర, భాస్కర్, అలివేలమ్మ తదితరులు పాల్గొన్నారు

# బాల్య వివాహాలను అరికట్టండి...

**ఎస్ఐ లతాశ్రీ**

**చింతూరు జూన్ 20 ప్రజాజ్యోతి** బాల్యవివాహాలను అరికట్టాలని చింతూరు మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ లతా శ్రీ పిలుపునిచ్చారు. బాలికలకు 18 బాలురకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతే బాలికలకు వివాహాలు జరపాలని సూచించారు. అలాగే బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల పై అవగాహన కల్పించారు. మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు గూర్చి, మొబైల్లో మహిళలను ట్రాపింగ్ చేయడం గూర్చి అవగాహన కల్పించారు. మహిళలను ఎవరైనా వేధిస్తే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడం మరువరాదని పేర్కొన్నారు. .112, తదితర నెంబర్లు కు ఫోన్ చేసి తెలపాలని అందుబాటులో ఉన్న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. మైనర్ బాలికలపై అత్యాచారాలు చేస్తే ఫోక్సో చట్టం ద్వారా శిక్షింపబడతారని పేర్కొన్నారు. ఎస్ఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. డిజిటల్ అరెస్టులు చేశామంటూ తమకు పైకం చెల్లించాలని కోరుతూ వాట్సాప్ లో కాల్స్ వస్తుంటాయని వాటిని ఎవరు లెక్క చేయవద్దని, అలా చేస్తే ఎకౌంట్లో ఉన్న డబ్బులు అన్ని మాయమవుతాయని పేర్కొన్నారు. ఇలాంటి కాల్స్ వస్తే తమకు తెలియజేయాలని కోరారు. మైనర్ బాలురు, బాలికలు లైసెన్సులేకుండా వాహనాలు నడిపితే వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపైజకేసులు పెడతామని పేర్కొన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్ వాడటం వల్ల 90 శాతం మరణాలు సంభవించకుండా ఉంటాయని కావున హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు వాహనానికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు విధిగా కలిగి ఉండాలని పేర్కొన్నారు. సిడిపిఓ. పి.జయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు చిన్న చిన్న సంఘటనలకు ఆవేశ పడిపోయి, మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఈ విధంగా చేసుకోవడం



వల్ల పిల్లలు అనాథలవుతారని తల్లిదండ్రులకు,చేసుకున్న భర్త వేదనకు గురవుతారని పేర్కొన్నారు. ఆత్మహత్య చేసుకోవటం మహాపాతకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం సుధాకర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో మహిళ చదువు కొని ఉండాలని, మహిళ విద్యాభివృద్ధి సాధించినప్పుడే ఆ కుటుంబంలోని పిల్లలు విద్యాభివృద్ధి సాధిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సి సి లు,మహిళా సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు

## కాగువాడ అంగన్వాడీ ని ఆకస్మిక తనిఖీ చేసిన సిపిఓ లక్ష్మి ప్రసన్న.

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం మండలం లో కాగువాడ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సిపిఓ లక్ష్మీ ప్రసన్న శనివారం నాడు ఆకస్మికంగా సందర్శించి కేంద్రంలో పిల్లలకు అందుతున్న పౌష్టికాహారం విద్యా ప్రమాణాలు మరియు స్వచ్ఛతను క్షుణ్ణంగా పరిశీలించారు ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం ఆవరణంలో చిన్నారుల భవిష్యత్తుకు మరియు పర్యావరణ పరిరక్షణకు అద్దం పట్టేలా ఏర్పాటుచేసిన హరితహారం కార్యక్రమంలో భాగంగా ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని వాస్తాలతో మొక్కలు నాటారు పచ్చదనం ప్రాముఖ్యతను వివరించిన అనంతరం అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులతో కలిసి ఆమె మధ్యాహ్నం భోజనం కార్యక్రమంలో పాల్గొన్నారు చిన్నారులకు వడ్డించిన పౌష్టికాహారం నాణ్యతను స్వయంగా రుచి చూసి పరిశీలించిన ఆమె లబ్ధిదారులైన గర్భిణీలు బాలింతలు మరియు చిన్నపిల్లలకు ప్రభుత్వ అందిస్తున్న పోషక ఆహార విలువలతో కూడిన ఆహారాన్ని క్రమం తప్పకుండా మెరుగైన రీతులు అందించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు ఈ ఉన్నత స్థాయి పర్యటన మరియు సామాజిక కార్యక్రమంలో సహాయ గణాంక అధికారి ఏ ఎస్ ఓ పి బాలరాజు, అంగన్వాడి సూపర్వైజర్ జి,అనురాధ, వ్యవసాయ అధికారి సింహాచలం తిరుపతి పట్నాయక్, వాగవాడ గ్రామ ప్రత్యేక అధికారి బి,కృష్ణారావు. పంచాయతీ



కార్యదర్శి ఎస్ పి సమత.పాల్గొని అంగన్వాడి కేంద్రం పనితీరుపై సమీక్ష నిర్వహించారు అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు ప్రముఖులైన మాజీ సర్పంచ్ జగదీశ్వర్ రావు, నల్లి పైడి నాయుడు, ఈ కార్యక్రమానికి విచ్చేసి హరితహారంలో భాగస్వాములయ్యారు గ్రామంలోని అంగన్వాడి కార్యకర్తలు ఆయా సిబ్బంది అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే రెవెన్యూ శాఖ లక్ష్యం

**- ఎమ్మార్వో వెంకటేష్ రామానుజుల**

**తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా రెవెన్యూ డే కార్యక్రమం**





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల మాట్లాడుతూ ప్రజలకు వేగవంతమైన ,పారదర్శకమైన సేవలను అందించడంలో రెవెన్యూ శాఖ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. భూ సంబంధిత సమస్యల పరిష్కారం ఆదాయ ధ్రువ పత్రాలు కుల ధృవ పత్రాలు ఇతర ప్రభుత్వ సేవలను ప్రజలకు సకాలంలో అందించేందుకు రెవెన్యూ శాఖ అన్ని వేళలు కృషి చేస్తుందన్నారు. ప్రజలు ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ,తమకు సంబంధించిన రెవెన్యూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీధర్ , రెవెన్యూ సిబ్బంది , వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ....




**చాగలమర్రి , జూన్ 20( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** స్వయం సహాయక సంఘాల మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ రంగారావు తెలియజేశారు.చాగలమర్రి పట్టణములోని వెలుగు కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వివిధ రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మట్లాడుతూ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మరియు గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం ఆధ్వర్యములో వార్షిక రుణ మరియు జీవనోపాధి ప్రణాళిక ద్వారా మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా చర్యలు తీసుకుంటామన్నారు. మహిళల ఆర్థిక అవసరాలను గుర్తించి స్థిరమైన గ్రామీణ జీవనోపాధులను స్థాపించడమే ఎ సి ఎల్ పి ( వార్షిక రుణ మరియు జీవనోపాధి ప్రణాళిక ) లక్ష్యం అన్నారు.ప్రస్తుతం ఇప్పటి వరకు రూ.కోటి రూపాయల దాకా స్వయం సంఘాలకు రుణాలు ఇచ్చామన్నారు.వ్యక్తిగత మరియు సామూహిక సంస్థలకు మద్దతు ఇవ్వడానికి అవసరమైన బ్యాంక్ అనుసమాధానాలు స్త్రీ రుణాలు కమ్యూనిటీ పెట్టుబడి నిధుల అవసరాలను ఈ ప్రణాళిక ద్వారా అంచనా వేయడం జరిగిందన్నారు.మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడానికి ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూ.పది కోట్లు లక్ష్యంగా గుర్తించామన్నారు.ఈ కార్యక్రమంలో ఎపిఎం నాగమ్మ , వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'సర్' కు బూత్ లెవెల్ ఏజెంట్లు సహకరించాలి ఎమ్మెల్యే ముప్పిడి

**బిఎల్ఎ లు సహకరించడం లేదన్న కథనానికి స్పందించిన ఎమ్మెల్యే**



**తాళ్లపూడి, జూన్20,ప్రజాజ్యోతి న్యూస్** ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో బూత్ లెవల్ ఆఫీసర్లకు (బీఎల్ఓ) బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏ) సహకరించడం లేదని 'పలు పత్రికలలో ప్రచురితమైన కథనానికి స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తక్షణమే స్పందించారు. శనివారం ఎమ్మెల్యే తాళ్లపూడి విచ్చేసిన నేపథ్యంలో అత్యవసర సమావేశంలో ఆయన బీఎల్ఏలకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఓటరు జాబితా అనేది ప్రజాస్వామ్యానికి పునాది. ఈ కార్యక్రమంలో బీఎల్ఓలకు బీఎల్ఏలు 100 శాతం పూర్తి సహకారం అందించాలన్నారు. ఇంటి సర్వేలో, కొత్త ఓటర్ల నమోదులో, ఫోటో సేకరణలో బీఎల్ఓలకు తోడుగా ఉండాలి" అని స్పష్టం చేశారు. బీఎల్ఓలు ప్రభుత్వ ఉద్యోగులు, వారి విధులకు ఆటంకం కలిగించడం, సహకరించకపోవడం సరికాదన్నారు. ఇకపై ఏ బీఎల్ఏ అయినా నిర్లక్ష్యం వహిస్తే వారిపై పార్టీ పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఓటరు జాబితాలో ఒక్క అర్హుడి పేరు కూడా మిస్ కాకూడదని ఆయన హెచ్చరించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో మండలంలోని బీఎల్ఏలు అప్రమత్తమయ్యారు. సర్ కార్యక్రమాన్ని రాత్రి వేళల్లో కూడా సచివాలయ సిబ్బంది నిర్వర్తించడం పట్ల వారిని ఎమ్మెల్యే అభినందించారు

## ప్రాణం తీసిన జీవనాధారం

**- రైలు ఢీ కొని గొర్రెల కాపరి మృతి**

**- పట్టాలపై గొర్రెలను రక్షిస్తుండగా చోటుచేసుకున్న ఘటన**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**పొందూరు మండలం పుల్లాజీపేట గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. 40 ఏళ్లుగా గొర్రెల పెంపకమే వృత్తిగా మలుచుకున్న ఆ జీవనాధారమే అతని ప్రాణాలను తీసింది. వివరాల్లోకి వెళ్తే రైల్వే పోలీసులు తెలిపిన సమాచారం మేరకు పుల్లాజీ పేట గ్రామానికి చెందిన శనగల పోతయ్య ( 47) గొర్రెల కాపరిగా జీవనం సాగిస్తున్నాడు. సుమారు నాలుగు దశాబ్దాలుగా తాతలు , తండ్రుల నుండి ఇదే వృత్తిని కొనసాగిస్తున్నాడు. శనివారం నాడు యధావిధిగా గొర్రెలను మేత మేపేందుకు తీసుకెళ్లగా అతని గొర్రెల మందలో కొన్ని గొర్రెలు సమీపంలో ఉన్న వాంద్రంగి గేట్ వద్ద ఉన్న రైల్వే ట్రాక్ పైకి వెళ్ళాయి. దీంతో అదే సమయంలో రైలు పట్టాలపై అతి వేగంగా రైలు రావడంతో ఈ విషయాన్ని గమనించిన గొర్రెల కాపరి వాటిని రక్షించేందుకు పట్టాల పైకి వెళ్ళాడు. పట్టాల మీద నుండి గొర్రెలను తప్పిస్తుండగా అదే రైలు అతన్ని ఢీ కొట్టింది. దీంతో గొర్రెల కాపరి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనలో ఈయనతో పాటు 30 గొర్రెలు మృతి చెందాయి. మృతునికు భార్య మంగమ్మ , దివిస్ ల్యాబ్ లో పనిచేస్తున్న కుమారుడు , డిగ్రీ చదువుతున్న కుమారుడు ఉన్నారు. ఈయన మృత్యు వార్త తెలియడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అయ్యారు. రైల్వే ట్రాక్ కు చేరుకుని బోరున విలపించారు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్ కు తరలించారు.

# సోషల్ మీడియాకు గుడ్‌బై చెప్పిన 'ఫంకీ' నటి.. కారణం ఇదే!



ప్రముఖ నటి కయాదు లోహర్ సోషల్ మీడియాకు తాత్కాలికంగా దూరంగా ఉండాలని నిర్ణయించుకుంది. శరీరానికి ఎలా విశ్రాంతి అవసరమో మనసుకు కూడా అలాంటి బ్రేక్ కావాలని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా అభిమానులకు వెల్లడించింది. కొంతకాలం స్క్రీన్‌కు దూరంగా ఉంటూ నిజ జీవితంతో మమేకం కావాలని, తనతో తాను ఎక్కువ సమయం గడపాలని అనుకుంటున్నట్లు ఆమె తెలిపింది. ఈ విషయంపై కయాదు ఇన్‌స్టాలో పోస్ట్ పెడుతూ.. "సోషల్ మీడియా నుంచి చిన్న అడుగు వెనక్కి వేస్తున్నాను. కొన్నిసార్లు మనం శరీరానికి ఇచ్చే విశ్రాంతి మనసుకు కూడా అవసరం. నేను కాస్త నెమ్మదించి, డిస్‌కనెక్ట్ అవ్వాలని, స్క్రీన్‌కు అవతల ఉన్న జీవితంతో, నాతో నేను ఎక్కువ సమయం గడపాలని భావిస్తున్నాను" అని రాశారు. ఇన్నిరోజులు నాకు మద్దతుగా నిలిచి, ప్రోత్సహించిన, దయ చూపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. మీ ప్రేమ, సందేశాలు నాకు ఎంతో విలువైనవి. నేను కొంతకాలం సోషల్ మీడియాకు దూరంగా ఉంటాను, కానీ ఏవైనా ముఖ్యమైన అప్‌డేట్స్ ఉంటే నా టీమ్ ఈ ఖాతా ద్వారా పంచుకుంటుంది. అందరూ సంతోషం, దయతో ఉండాలని కోరుకుంటున్నాను. త్వరలో కలుద్దాం అని పేర్కొన్నారు. సినిమాల విషయానికి వస్తే.. ఇటీవలే ఫంకీతో అలరించిన ఈ భామ తెలుగులో నాని సరసన ది ప్యారడైజ్ చిత్రంలో నటిస్తుంది. ఇదే కాకుండా దర్శకుడు మరియప్పన్ చిన్న తెరకెక్కిస్తున్న తమిళ్ హారర్ థ్రిల్లర్ 'ఇమ్మోర్టల్'లో నటిస్తున్నారు. ఈ చిత్రంలో ఆమెకు జోడీగా నటుడు, సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్ కుమార్ కనిపించనున్నారు. ఇటీవల విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. ఈ సినిమాలో టీఎం కార్తీక్, కుమార్ నటరాజన్, లొల్లు సభ మారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. అరుణ్‌కుమార్ ధనశేఖరన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శామ్ సీఎస్ సంగీతం అందిస్తున్నారు.



# థియేటర్లలో హిట్.. ఓటీటీలోకి అర్జున్ 'బ్లాస్ట్'!

యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా చాలా రోజుల తర్వాత సోలో హీరోగా నటించి థియేటర్లలో భారీ విజయం అందుకున్న లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ 'బ్లాస్ట్'. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన ఈ చిత్రం కేవలం పాజిటివ్ మౌత్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద రూ.70 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచింది. ఇప్పుడు ఈ సూపర్ హిట్ చిత్రం థియేటర్లలో ఉండగానే ఓటీటీ ఆడియన్స్‌ను అలరించేందుకు సిద్ధమైంది. ప్రముఖ డిజిటల్ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకుంది. జూన్ 25 నుంచి ఈ చిత్రం నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి రానుంది. ఒరిజినల్ వెర్షన్ తమిళంతో పాటు తెలుగు, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఒకేసారి స్ట్రీమింగ్ కానుంది. తెలుగులో ఈ సినిమాను 'బ్లాస్ట్ జోన్' అనే టైటిల్‌తో విడుదల చేయబోతున్నారు. 'కేజీఎఫ్', 'సలార్' చిత్రాల ఫేమ్ రవి బస్రూర్ ఈ సినిమాకు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించారు. ఆయన మార్క్ బీజీఎం యాక్షన్ సీన్లను నెక్ట్స్ లెవెల్‌కు ఎలివేట్ చేసింది. అర్జున్ సర్జా, ప్రీతి ముకుందన్, అభిరామి, అర్జున్ చిదంబరం ప్రధాన పాత్రలు పోషించారు. ఈ చిత్రంతో సుభాష్ కె రాజ్ అనే సరికొత్త దర్శకుడు పరిశ్రమకు పరిచయమయ్యాడు. కథ విషయానికి వస్తే, రాజారామ్ అనే కరాటే మాస్టర్ కుటుంబం చుట్టూ కథ తిరుగుతుంది. రాజారామ్ పిల్లలకు కరాటే శిక్షణ ఇస్తూ, మెడికల్ షాప్ నడుపుతుంటాడు. అతని భార్య నీలవేణి కూడా ఒకప్పుడు కరాటే ఛాంపియనే. వీరి కూతురు నీల ఐటీ ఉద్యోగం చేస్తుంటుంది. రాజారామ్ చిన్నప్పటి నుంచే తన కూతురిని సమాజంలో అన్యాయం జరిగితే ఎదురించేలా ధైర్యంగా పెంచుతాడు. ఒకరోజు లోకల్ రౌడీ కృపాకర్ మెడికల్ షాప్‌లోకి వచ్చి గొడవ చేసి బలవంతంగా మందులు తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తాడు. తండ్రి నేర్పిన ధైర్యంతో నీల ఆ రౌడీని చితకబాదుతుంది. పోలీసులు అతన్ని జైల్లో పెడతారు. అయితే ఆ కృపాకర్ గ్యాంగ్‌కు వెనుక మోస్ట్ వాంటెడ్ క్రిమినల్, హంతకుడైన అబ్రహం ఉంటాడు. ఈ గొడవ కారణంగా అబ్రహం గ్రూప్ నీల కుటుంబంపై పగ పెంచుకుని ఏం చేస్తారు అనేది ఈ సినిమా కథ.

# నటి రుక్మిణి వసంత్ డీప్‌ఫేక్ కేసు.. ముగ్గురు నిందితుల అరెస్ట్



కన్నడ నటి రుక్మిణి వసంత్‌కు సంబంధించిన ఏఐ జనరేటెడ్ ఫొటోలు, వీడియోలను సృష్టించి సోషల్ మీడియాలో షేర్ చేశారనే ఆరోపణలపై బెంగళూరు సైబర్ క్రైమ్ పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేశారు. నిందితులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ ఉపయోగించి 'కాంతార: చాప్టర్ 1' నటి మార్ఫ్ చేసిన విజువల్స్ క్రియేట్ చేశారని, ఆమె పరువుకు భంగం కలిగించే ఉద్దేశంతో వాటిని ఆన్‌లైన్‌లో షేర్ చేశారని పోలీసు అధికారులు తెలిపారు. ఈ ఆపరేషన్ సందర్భంగా మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్న అధికారులు కేసుపై వివరమైన దర్యాప్తు ప్రారంభించారు. ఏఐ జనరేటెడ్ బికినీ ఫొటోలు వైరల్ అయిన తర్వాత నటి రుక్మిణి సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. వైరల్ అవుతున్న విజువల్స్ పూర్తిగా ఫేక్ అని, వాస్తవం కాదని స్పష్టం చేసిన ఆమె, టెక్నాలజీ దుర్వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. అయితే ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు నిందితులను చాకచాక్యంగా పట్టుకున్నారు. ఇక తాజాగా నిందితులను జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా, దర్యాప్తు కొనసాగుతున్నందున కస్టడీకి రిమాండ్ చేశారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం, భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. మార్ఫ్ చేసిన కంటెంట్ క్రియేషన్, సర్క్యులేషన్‌లో మరికొందరు వ్యక్తులు ఉన్నారా అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నారు.

# నాగబంధం' కోసం ఖర్చు చేసిన ప్రతి రూపాయి తెరపై కనిపిస్తుంది



"జీవితంలో ఎన్నో కలలు, ఎన్నో ఆలోచనలు ఉంటాయి. కానీ, ఒక గొప్ప విజన్‌ను ఆచరణలోకి తీసుకురావాలంటే దాన్ని నమ్మే నిర్మాత అవసరం. మా నిర్మాత కిషోర్‌గారికి హృదయపూర్వక ధన్యవాదాలు. 'నాగబంధం' సినిమా కోసం ఆయన ఖర్చు చేసిన ప్రతి రూపాయి తెరపై కనిపిస్తుంది" అని డైరెక్టర్ అభిషేక్ నామా తెలిపారు. విరాట్ కర్ణ హీరోగా, నభా నటేష్, ఐశ్వర్యా మీనన్ హీరోయిన్లుగా నటించిన చిత్రం 'నాగబంధం--ది సీక్రెట్ ట్రెజర్'. కిషోర్ అన్నపురెడ్డి, నిషిత నాగిరెడ్డి నిర్మించిన ఈ మూవీ జూలై 3న విడుదల కానుంది. శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో చిత్రదర్శకుడు అభిషేక్ నామా మాట్లాడుతూ-- "ఈ చిత్రంలో కనిపించే విజువల్ ఎఫెక్ట్స్ కూడా మన తెలుగు సాంకేతిక నిపుణులు రూపొందించినవే కావడం నాకు మరింత గర్వంగా ఉంది. విజువల్‌గా, సాంకేతికంగా ఈ సినిమా ప్రేక్షకులకు ఒక గ్రాండ్ థియేట్రికల్ అనుభూతిని అందిస్తుంది" అని పేర్కొన్నారు. విరాట్ కర్ణ మాట్లాడుతూ-- "మన పురాతన ఆలయాలు, వాటి వెనుక ఉన్న రహస్యాలు, చరిత్రను తర్వాతి తరాలకు తెలియజేసేలా ఈ సినిమా ఉంటుంది" అని చెప్పారు. "మన సనాతన ధర్మం, చారిత్రక అంశాలను అద్భుతంగా ఆవిష్కరించిన చిత్రం 'నాగబంధం'. ఇలాంటి ఎపిక్ కథలో భాగం కావడం నాకు ఆనందంగా ఉంది" అన్నారు నభా నటేష్. "మేమంతా అభిషేక్‌గారి విజన్‌ను నమ్మి ఈ ప్రయాణంలో భాగమయ్యాం" అని ఐశ్వర్యా మీనన్ పేర్కొన్నారు. కిషోర్ అన్నపురెడ్డి మాట్లాడుతూ-- "నాగబంధం' కోసం అందరూ ఎంతో అంకితభావంతో పని చేశారు. ఆ మ్యాజిక్‌ను జూలై 3న ప్రేక్షకులు థియేటర్లలో చూస్తారు" అని తెలి?రు. "ఈ సినిమా మొత్తం ప్రయాణంలో దైవానుగ్రహం మాకు అండగా నిలిచింది. ఎన్ని సవాళ్లు వచ్చినా షూటింగ్ ఆగలేదు" అని నిషిత నాగిరెడ్డి పేర్కొన్నారు. ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో సంగీత దర్శకులు అబి--జునైద్, కెమెరామేన్ సౌందర రాజన్ మాట్లాడారు.

# సినిమాలకు గుడ్ బై చెప్పనున్న బిగ్ బాస్ బ్యూటీ.. త్వరలో అతనితో పెళ్లి?



త్వరలోనే బిగ్ బాస్ సీజన్ 10 మొదలుకానుంది. ఇప్పటికే 9 సీజన్స్ విజయవంతంగా పూర్తి చేసుకున్న బిగ్ బాస్ గేమ్ షో ఇప్పుడు సీజన్ 10కు సిద్ధం అయ్యింది. కాగా బిగ్ బాస్ ద్వారా ఇప్పటికే చాలా మంది గుర్తింపు తెచ్చుకున్నారు. చాలా మంది బిగ్ బాస్ పుణ్యమాని క్రేజ్ తెచ్చుకున్నారు. అలాగే కొంతమందికి హీరోయిన్ ఛాన్స్ కు కూడా వచ్చాయి. అలాంటి వారిలో ఇప్పుడు మనం చెప్పుకోబోతున్న హీరోయిన్ ఒకరు. హీరోయిన్ గా కెరీర్ మొదలు పెట్టి తన నటనతో ఆకట్టుకుంది ఈ చిన్నది. కానీ ఆశించిన స్థాయిలో ఆఫర్స్ అందుకోలేకపోయింది. దాంతో బిగ్ బాస్ గేమ్ షోలో ఛాన్స్ అందుకుంది. బిగ్ బాస్ లో తన నటనతో పాటు అందంతో ఆకట్టుకుంది. అలాగే క్రమంలో బిగ్ బాస్ హౌస్ లో తోటి కంటెస్టెంట్ తో లవ్ ట్రాక్ కూడా నడిపింది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఈ అమ్మడు ఇప్పుడు సినిమాలకు గుడ్ బై చెప్పేసి పెళ్లి చేసుకోబోతుందని అంటున్నారు. ఆమె ఎవరో కాదు.. మోనాల్ గజ్జర్.. ఈ అందాల భామ చేసింది తక్కువ సినిమాలే అయినా మంచి గుర్తింపు తెచ్చుకుంది. అలాగే ఎక్కువగా గ్లామర్ పాత్రలకే పరిమితమైనప్పటికీ తెలుగు ఆడియెన్స్ కు బాగా చేరువైందీ అందాల తార. సాధారణంగా సినిమా హీరోయిన్లుగా కొనసాగుతూ ఎవరూ బిగ్ బాస్ లాంటి రియాలిటీ షోలకు వెళ్లరు. కానీ మోనాల్ గజ్జర్ హీరోయిన్ గా కొనసాగుతుండగానే బిగ్ బాస్ తెలుగే సీజన్-4లో కంటెస్టెంట్ గా పాల్గొంది. తన ఆట, మాట తీరుతో బిగ్ బాస్ ఆడియెన్స్ కు బాగా చేరువైంది. అలాగే తోటి కంటెస్టెంట్ తో ప్రేమాయణం నడిపింది. అయితే బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత ఈ అందాల తారకు తెలుగులో అవకాశాలు కరువయ్యాయి. దీంతో తన సొంత రాష్ట్రం గుజరాత్ కు వెళ్లిపోయింది. ప్రస్తుతం అక్కడే సినిమాలు, టీవీ షోలు చేస్తూ బిజి బిజీగా ఉంటోంది. మోనాల్ సినిమాల విషయానికొస్తే సుడిగాడు సినిమాతో ఒక్కసారిగా సెన్సేషన్ అయ్యింది. ఆ తర్వాత రెండు మూడు సినిమాలు చేసింది. 2014లో బ్రదర్ ఆఫ్ బొమ్మాళి అనే సినిమాలో నటిగా కనిపించింది మోనాల్. తర్వాత గ్యాప్ తీసుకొని మళ్లీ 2021లో అల్లుడు అదుర్స్ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ తో సందడి చేసింది. ఆ తర్వాత తెలుగు తెరపై కనిపించలేదు. ప్రస్తుతం ఈ బ్యూటీ గుజరాతి సినిమాలు, వెబ్ సిరీస్ లు, టీవీ షోలతో బిజీగా ఉంటోంది. ఇదిలా ఉంటే ఈ అమ్మడు అఖిల్ తో బిగ్ బాస్ లో ప్రేమాయణం సాగించింది. బయకు వచ్చిన తర్వాత కూడా ఈ ఇద్దరూ కలిసి పలు షోల్లోనూ పాల్గొన్నారు. ఇక ఇప్పుడు ఈ ఇద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారని టాక్ వినిపిస్తుంది. మోనాల్ సినిమాలకు గుడ్ బై చెప్పేసి అఖిల్ పెళ్లి చేసుకొని సెటిల్ అవ్వనుందని టాక్ వినిపిస్తుంది. మరి ఈ వార్తల్లో వాస్తవమెంత అన్నది తెలియాల్సి ఉంది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,